
# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - గురువారం 8 మే 2025 | సంపుటి:9 | సంచిక:132 | పేజీలు:8+4 | వెల: రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA| HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM |







**6th May, Tuesday Midnight**

## Operation Sindoor

**Starts:** 1.05

**Ends:** 1.30

9 Terror Camps Smashed

70 Terrorists Killed.. including 10 members of Masood familiy

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ మంగళవారం అర్ధరాత్రి మెరుపు దాడి జరిపి ఉగ్రవాదుల శిబిరాలను నాశనం చేసింది. ఉగ్రనాయకులను మట్టుబెట్టింది. ఒక్కసారిగా విరుచుకుపడ్డ యుద్ధవిమానాలు, మిస్సైల్స్ కురిపిస్తున్న బాంబుల మోతలు.. మెరుపులతో షాక్ తిన్న ప్రపంచం ఏం జరుగుతుందో? తెలుసుకునే లోపే ఆపరేషన్ విజయవంతంగా ముగించాయి మన రక్షణ దళాలు. అనూహ్యంగా జరిపిన ఈ మిలిటరీ స్ట్రైక్స్ గురించిన వివరాలు.. విశేషాలను భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. పాకిస్తాన్ లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు వారు తెలిపారు.



2

## మనందరికీ గర్వకారణం

రాష్ట్రపతితో ప్రధాని భేటీ • ఆపరేషన్ సిందూర్‌పై వివరణ



## గట్టి జవాబిచ్చినం

సైనికులు అద్భుత పరాక్రమాన్ని ప్రదర్శించారు



## సినిమా అప్పుడే అయిపోలేదు

ఇది ఆరంభం మాత్రమే • మనోజ్ నరవణే వ్యాఖ్యలు

# జయహో భారత్

ప్రపంచంలోనే అతిపెద్ద సైన్యంగా పేరుపొందిన భారత రక్షణ దళాలు మంగళవారం అర్ధరాత్రి పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడి చేశాయి. నిశ్శబ్దంగా భారత్ నుంచి బయలు దేరిన యుద్ధ విమానాలు, మిసైళ్లు ఉగ్రవాద కేంద్రాలపై విరుచుకుపడ్డాయి. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్లో 5 కలిపి.. అమాయకులను హతమారుస్తున్న మొత్తం 9 ఉగ్రవాదుల స్థావరాలు, శిక్షణా కేంద్రాలపై బాంబులు కురిపించాయి. ఈ దాడుల్లో ఉగ్రస్థావరాలు ధ్వంసం కాగా, 70 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. జైషే మహ్మద్ చీఫ్ అజర్ మసూద్ కుటుంబసభ్యులు 10 మంది కూడా మరణించారు. పాకిస్తాన్ చేస్తున్న ఉగ్ర కార్యకలపాలకు భారత్ బదులు చెప్పిన గుణపాఠంగా ప్రపంచం వర్ణిస్తున్న ఈ ఆపరేషన్‌ను ఆ దేశం మాత్రం యుద్ధ చర్యగా అభివర్ణించింది. అయితే, భారత్ తన చర్యలను కట్టిపెడితే తాము ప్రతి దాడికి దిగబోమంటూ కాళ్ల బేరానికి రావడం గమనార్హం. మరో పక్క ప్రపంచ నేతలంగా దాదాపు ముక్తకంఠంతో భారత్ చేసిన పని సరైనదేనంటూ, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నవారికి ఇలాంటి శాస్తి జరగాలంటూ మన సైన్యం చేసిన పనికి కితాబిస్తున్నారు. అంతర్జాతీయ మీడియా కూడా దాదాపు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. స్వీయ రక్షణ భారత దేశ హక్కు అని చెబుతోంది. దీనితో పాక్ పాఠం నేర్చుకుంటుందా? అంటే లేదనే స్పష్టమవుతోంది. ఒక పక్క ఆపరేషన్ సిందూర్‌పై ప్రపంచం ప్రశంసిస్తుండగా మరో పక్క ఎల్ ఓ సీ వద్ద కాల్పుల విరమణకు తూట్లు పొడుస్తూ 15 మంది సాధారణ పౌరులను పొట్టనబెట్టుకుంది. ఈ నేపథ్యంలోనే నిన్నటి మెరుపు దాడులనుద్దేశించి రక్షణ దళాలు అభివర్ణించినట్టు 'సినిమా అప్పడే అయిపోలేదు' అనే భావించాలి.

## అయినా.. పాక్ తీరు మారలేదు



# భారత దళాలకు సెల్యూట్

**వెలగపూడి:** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు భారత సాయుధ దళాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ''పహల్గామ్ ఉగ్రదాడికి వేగంగా ప్రతీకారం తీర్చుకున్న భారత సాయుధ దళాల యోధులకు నేను గర్వంగా సెల్యూట్ చేస్తున్నాను. వారి అసమాన ధైర్యం, కచ్చితత్వంతో, ఉక్కు సంకల్పంతో మన దేశం తనను తాను రక్షించుకుంటుందని వారు మళ్లీ నిరూపించారు'' అని చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు పూర్తి మద్దతును వ్యక్తం చేస్తూ, మోదీ నిర్ణయాత్మక నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ''ఈ రోజు, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రపంచం మన బలం, దఢ సంకల్పాన్ని చూసింది. మన దేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉంది. మన సాయుధ దళాలకు మద్దతు ఇస్తుంది'' అని ప్రకటించారు.

## వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్.. మోదీ



**అమరావతి:** పాక్‌లో ఉగ్రవాదుల భరతం పట్టేలా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. ''మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్ పేరు మోదీ'' అని పేర్కొంటూ ఓ ప్రత్యేక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని పాయింట్లు, పాక్ ఉగ్రవాద స్థావరాలపై సైన్యం జరిపిన దాడుల దశ్యాలు, ప్రధాని మోదీ ప్రసంగంలోని కొన్ని

...మిగతా 2లో

## చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు మోదీ పోరాటం ఆగదు



**హైదరాబాద్:** పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. ''పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం

...మిగతా 2లో

## పాక్‌కు గొప్ప రిటర్న్ గిఫ్ట్

ఎంపీ అసదుద్దీన్



**ఉగ్ర స్థావరాలపై దాడులు, ఆపరేషన్ సిందూర్'ను స్వాగతించిన ఒవైసీ**

**పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పలువురి అభివర్ణన**

**ఉగ్రవాదంపై ఉక్కుపాదం కొనసాగాలని పిలుపు**

హైదరాబాద్, మనం ప్రతినిధిః పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ దళాలు దాడులు నిర్వహించాయన్న వార్తల నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణకు చెందిన పలువురు నేతలు ఈ దాడులను పహల్గామ్ ఉగ్రదాడికి సరైన ప్రతీకారమని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ దాడులను స్వాగతిస్తూ 'ఎక్స్' వేదికగా స్పందించారు. పాకిస్తాన్, పీఓకేలో భారత బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఆయన సమర్థించారు.

## 'ఆపరేషన్ సిందూర్'.. అంతర్జాతీయ మీడియా స్పందన..

**ఢిల్లీ, మే 7:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. దాయాది పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులతో విరుచుకుపడింది. భారత్ చర్యపై అంతర్జాతీయ మీడియా విస్తృత కవరేజ్ ఇచ్చింది. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' కు సంబంధించిన వార్తలను ప్రముఖంగా ప్రచురించాయి. భారత్-పాకిస్థాన్‌ల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను ప్రస్తావించాయి.




'పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్పా భారత్ వైమానిక దాడులు చేసింది' అంటూ సీఎన్ఎన్ తన వార్తా కథనంలో పేర్కొంది.

'పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండు వారాల అనంతరం పాకిస్థాన్‌పై భారత్ దాడి' చేసిందని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.


'పాక్, పాక్ ఆక్రమిత ప్రాంతాల్లోని తొమ్మిది స్థావరాలపై భారత్ వైమానిక దాడులు' చేసిందని బీబీసీలో కథనాలు

'పాకిస్థాన్ భూభాగంలోకి భారత్ క్షిపణులు ప్రయోగించింది. ఇది యుద్ధ చర్య అని పాకిస్థాన్ పేర్కొంది'- అసోసియేటెడ్ ప్రెస్

'కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై భారత్ వైమానిక దాడులు' చేపట్టిందని వార్తా కథనం - రాయిటర్స్

## సీబీఐ డైరెక్టర్ సర్వీసు పొడిగింపు

**కొత్త సంచాలకుడి నియామకంపై ఉన్నత స్థాయి సమావేశంలో ఏకాభిప్రాయం కుదరనందునే.. ప్రవీణ్ సూద్‌కు పదవీకాల పెంపు**



**ఢిల్లీ, మే 7ః** సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు కేంద్రం పొడిగించింది. కొత్త సీబీఐ డెరెక్టర్ విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రవీణ్ సూద్ పదవీకాలాన్ని మరో ఏడాది కొనసాగించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నియామకానికి అపాయింట్స్ కమిటీ ఆప్ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 1986 కర్ణాటక బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ప్రవీణ్ సూద్ రెండేళ్ల కాలపరిమితి మే 24వ తేదీతో ముగియాల్సి ఉంది.కొత్త సీబీఐ బాస్ ఎన్నిక కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

...మిగతా 2లో

## 'ఆపరేషన్ సిందూర్'.. ప్రపంచ నేతల స్పందన



**ఢిల్లీ, మే 7:** 'ఆపరేషన్ సిందూర్'పై ప్రపంచ నేతలు స్పందిస్తున్నారు. భారత్‌కు తన మద్దతు ఉంటుందని ఇజ్రాయెల్ తెలిపింది.

'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పహల్గాం ఘటనకు ప్రతీకార చర్య చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం అర్ధరాత్రి 1:44 గంటలకు పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. దీనిపై ప్రపంచ నేతలు స్పందిస్తున్నారు. ఇరుదేశాలు ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. ఈ దాడులు త్వరగా ముగిసిపోవాలని ఆశాభా వం వ్యక్తంచేశారు. మరోవైపు భారత సైనిక చర్యల గురించి భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అమెరికా సలహాదారు మార్క్ రూబియోతో మాట్లాడారు.'దీనికి వీలైనంత త్వరగా ముగింపు పలకాలి. రెండు శక్తిమంతమైన దేశాల మధ్య యుద్ధం ఎవరూ కోరుకోరు. భారత్, పాక్లకు ఎంతో చరిత్ర ఉంది. వీటి మధ్య ఎన్నో ఉద్రిక్తతలు ఉన్నాయి. అయితే ప్రపంచానికి శాంతి కావాలి. ఘర్షణలు వద్దు' - అమెరికా అధ్యక్షుడు ట్రంప్

'భారత్, పాక్ రెండూ దాయాది దేశాలు. ఇవి రెండూ చైనాకు పొరుగు దేశాలే. చైనా అన్నిరకాలుగా

...మిగతా 2లో

కర్రెగుట్టలలో మరో ఎన్‌కౌంటర్

## 26 మంది మావోయిస్టుల మృతి

**దృవీకరించిన ఛత్తీస్‌ఘడ్ హోం మంత్రి**

**మృతులలో అగ్రనేతలు?**



**చర్ల, మే 7 (మనం న్యూస్):** తెలంగాణ - ఛత్తీస్గడ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో 22 మంది మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణాలోని భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా, ఛత్తీస్గడ్ లోని బీజపూర్ జిల్లాల నడుమ గల కర్రెగుట్టలపై భారీ సంఖ్యలో మావోయిస్టులు తలదాచుకున్నారనే సమాచారంతో అపరేషన్ కగార్ పేరిట గత 21 వ తేదీ నుండి కర్రెగుట్టలను వేలాది సి ఆర్ పి ఎఫ్, కోబ్రా, డి ఆర్ జి , ఎస్ టి ఎఫ్ బలగాలు చుట్టుముట్టాయి. భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఏర్పాటు చేసిన మందుపాతరలను ఒకొక్కటిగా వెలుపలికి తీసి నిర్వీర్యం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు మందుపాతరలు పేలి ముగ్గురు డి ఆర్ జి జవాన్లు మృతిచెందారు. కర్రెగుట్టలలో బాగమైన దోబె కొండలు, నీలం సరాయి కొండలపై బలగాలు బేస్ క్యాంప్ లను ఏర్పాటు

...మిగతా 2లో

## 24 ఆయుధాలతో 25 నిమిషాల్లో..

# ఉగ్రస్థావరాల నాశనం

## 70 మందికి పైగా ఉగ్రవాదులు ఖతం





- టెర్రరిస్ట్ క్యాంపులు నేలమట్టం
- దాయాది దేశానికి గుణపాఠం..
- ఏం జరుగుతుందో తెలుసుకునే లోపు అంతా జరిగిపోయింది

**శ్రీనగర్, మే 7:** ఆపరేషన్ సిందూర్‌తో భారత్ గతంలో జరిపిన మెరుపుదాడుల కంటే ఇప్పటి 'ఆపరేషన్ సిందూర్' పూర్తిగా భిన్నమైనది. 2016లో ఉరి ఉదంతం తరువాత నిర్వహించిన మెరుపుదాడులు, 2019లో బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్ సహా గతంలో ఎన్నడూ ఇటువంటి దాడులు చేపట్టలేదు. సాంకేతికపరంగా ఈ ఆపరేషన్ అత్యంత బలమైనది.. ఖర్చుతో కూడుకొన్నది. 'భారీ సంఖ్యలో ఉగ్రవాదులను హతమార్చడంతో.. టెర్రరిస్ట్ నెట్వర్క్ లు, వాటి హ్యాండ్లర్లకు తీవ్ర హెచ్చరికలు వెళ్లినట్లైంది. దీంతోపాటు భారత్ అవసరమైతే ముందస్తుగా దాడి చేయగలదని.. పాకిస్తాన్ లోని ఎంత దూరంలోని లక్ష్యాన్నైనా తాము చేరుకోలనని చెప్పినట్లైంది. దీంతోపాటు ఉగ్రదాడులకు ప్రతిస్పందించడమంటే కేవలం శక్తినే చూపబోమని.. టెర్రరిస్టుల కార్యకలాపాలు, ఇతర వనరుల పునాదులను పెకలించేస్తామని ఈ దాడులతో పేర్కొంది. అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించే 24 ఆయుధాలను భారత్ వినియోగించింది. వీటిలో క్షిపణులు, బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లు ఉన్నాయి. మొత్తం తొమ్మిది ఉగ్ర క్యాంపులను ఏకకాలంలో ధ్వంసం చేశాయి. దాదాపు 70 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. మరో 60 మంది వరకు గాయపడ్డారు. ఈ దాడి కోసం భారత్ ఇంటెలిజెన్స్ అధికారులు ఉపగ్రహ చిత్రాలను, హ్యూమన్ ఇంటెలిజెన్స్, ఉగ్ర కమ్యూనికేషన్లను విశ్లేషించి.. జైషే మహమ్మద్, లష్కరే వినియోగించే కాంప్లెక్సు లను గుర్తించారు. వీటితోపాటు ఆ ఉగ్ర సంస్థల ఆయుధ డిపోలను, బ్రెయిన్ వాషింగ్, స్లీపర్ సెల్ ప్లానింగ్ కేంద్రాలను నిర్ధరించుకొన్నారు. ఇక సరిహద్దులకు అత్యంత సమీపంలో ఉన్న స్థావరాలపై మానవ రహిత విమానాలతో కొన్ని రోజులుగా నిఘా ఉంచారు. ఆయుధాల ఎంపికలో కూడా అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలు ఛేదించేవాటినే ఎంచుకొన్నారు. స్కాల్ప్ క్రూజ్ మిసైల్, హ్యామర్ గైడెడ్ బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లను ఎంచుకొన్నారు. దాదాపు 25 నిమిషాలపాటు జరిగిన ఈ ఆపరేషన్లో అంతర్జాతీయ సరిహద్దులకు దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని బవహల్పూర్ జైషే క్యాంప్ సహా పలు స్థావరాలను నేల మట్టం చేసింది. ఇక్కడ పాక్ ఆర్మీ రెజిమెంటల్ సెంటర్ కూడా ఉంది.

# 26 మంది మావోయిస్టుల మృతి

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుని మావోయిస్టుల కొరకు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. అత్యంత ఆదునిక సాంకేతికతతో డ్రోన్లు, సిగ్నలింగ్ టవర్ల ద్వారా మావోయిస్టుల కథలికలను గుర్తించి దాడులు నిర్వహిస్తున్నారు. కే 9, కే 3 డాగ్ స్క్వాడ్ బృందాలు భూగర్భ బంకర్ల లో మావోయిస్టులను గుర్తించే పనిలో ఉన్నాయి. ఈ క్రమంలో ఇప్పటి వరకు జరిగిన పలు ఎన్ కౌంటర్లలో మొత్తం 26 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఛత్తీస్ఘడ్ హోం మంత్రి విజయ్ శర్మ ప్రకటించారు. ఏప్రెల్ 24 న జరిగిన ఎదురుకాల్పులలో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందగా మే 5 వ తేదీన ఒక మహిళా మావోయిస్టు, మంగళవారం సాయంత్రం నుండి బుధవారం మద్యాహ్నం వరకు జరిగిన ఎదురుకాల్పులలో మొత్తం 22 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు హోం మంత్రి ప్రకటించారు. కాగా మృతులలో పలువురు మావోయిస్టు పార్టీ అగ్రనేతలు ఉన్నట్లు తెలియవస్తోంది. సంఘటనా ప్రాంతం వద్ద నుండి పెద్ద ఎత్తున ఆయుదాలు, పేలుడు పదార్ధాలు, నిత్యావసర సరుకులను భద్రతా బలగాలు స్వాదీన పరుచుకున్నాయి. ఎన్ కౌంటర్ ను ఛత్తీస్ఘడ్ నక్సల్స్ ఆపరేషన్ ఏడిజి వివేకానంద సిన్హా, సి ఆర్ పి ఎఫ్ ఐజి రాకేష్ అగర్వాల్, బస్తర్ ఐజి సుందర్ రాజ్ లు పర్యవేక్షిస్తూ బలగాలకు పలు సూచనలు చేస్తున్నారు.

# సీబీఐ డైరెక్టర్ సర్వీసు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

నేతృత్వంలో ఈ వారం మొదట్లో ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగింది. మోదీ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, సీజేఐ సంజీవ్ ఖన్నా పాల్గొన్నారు. అయితే ఈ సమావేశంలో సీబీఐ కొత్త చీఫ్ విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు.ప్రవీణ్ సూద్ 1986లో ఐపీఎస్లో చేరారు. 1989లో మైసూరులో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్గా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత బళ్లారి, రాయచూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్గా సేవలందించారు. అనంతరం బంగళూరు డీసీపీగా పనిచేశారు. 1999 నుంచి మూడేళ్ల పాటు మారిషస్లో డిప్యుటేషన్ మీద పనిచేశారు.సుప్రీంకోర్టు 2019లో ఇచ్చిన ఆదేశాల ప్రకారం, 6 నెలల కంటే తక్కువ సర్వీసు మిగిలి ఉన్న వారిని సీబీఐ డెరెక్టర్ పదవికి పరిశీలించరాదు. సీబీఐ డెరెక్టర్ పదవీకాలం కనీసం రెండేళ్లు ఉండాలి. అపాయింట్మెంట్ కమిటీ సమ్మతితో మాత్రమే బదిలీ చేయాల్సి ఉంటుంది.

# పాక్‌కు గట్టి జవాబిచ్చినం

## సైనికులు అద్భుత పరాక్రమాన్ని ప్రదర్శించారు

## ఉగ్రవాదులనే మట్టుబెట్టినం..

## పాకిస్తాన్ పౌరులకు ఇబ్బంది కలిగించలేదు

## కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**ఢిల్లీ, మే 7:** 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్కు గట్టి జవాబిచ్చామని కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ ‌సింగ్ పేర్కొన్నారు. రాత్రికిరాత్రి మన సైనికులు చరిత్ర సృష్టించారని కొనియాడారు. అలాగే సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు చెప్పారు. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్కు చెందిన ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.

సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారు. ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడులు చేసి సత్తా చాటారు. ఈ క్రమంలో సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలిగించలేదు. ఉగ్ర శిబిరాలనే లక్ష్యంగా చేసుకున్నారు. పహల్గాంలో అమాయకపౌరులను చంపిన వారినే మట్టుపెట్టాం. దేశ భద్రతకు భంగం కలిగించే చర్యలను సహించం. భారత్ లక్ష్యం పాక్ కాదు.. ఉగ్రవాదులు. ధైర్యసాహసాలు ప్రదర్శించిన మన సైనికులు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇక సరిహద్దు రాష్ట్రాల విషయంలో పూర్తి అప్రమత్తతతో ఉన్నాం'' అని మంత్రి చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి (ౡజ్పిజూజ్పఝ ఫ్ఠటటౌట ఓ్పఛిజు)తో భారత్, పాక్ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న వేళ మనదేశం ప్రతీకార చర్యలు చేపట్టింది. భారత్పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టింది. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొంది. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా.. పాక్ సైనిక సదుపాయాలపై ఎక్కడా దాడులు చేపట్టలేదని భారత ప్రభుత్వం పేర్కొంది. ఆపరేషన్ సింద్పూ పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం 'భారత్ మాతా కీ జై' పేరుతో పోస్టులు పెట్టారు.

# మనందరికీ గర్వకారణం

- మనందరికీ గర్వకారణం
- రాష్ట్రపతితో ప్రధాని భేటీ
- ఆపరేషన్ సిందూర్‌పై వివరణ
- కేబినెట్ సమావేశంలోనూ దీనిపై మాట్లాడిన మోడీ
- అర్థరాత్రి జరిగిన ఆపరేషన్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన మోడీ

**ఢిల్లీ, మే 7:** పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై విజయవంతంగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని నరేంద్ర మోడీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. దీనికన్నా ముందు ప్రధాని కేబినెట్ సమావేశంలో దాడులపై మంత్రివర్గ సహచరులకు వివరించారు.

**కేంద్ర కేబినెట్ సమావేశం..**

ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఆపరేషన్‌లో భాగంగా పాక్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ చేసిన స్ట్రైక్స్ గురించి ప్రధాని సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది.

# ఏపీ పీఎస్సీ గ్రూప్-1 మూల్యాంకనం కుంభకోణం కేసు..ధాత్రి మధుకు రిమాండ్



**విజయవాడ:** వైకాపా హయాంలో జరిగిన ఏపీ పీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో 'క్యామ్ సైన్' డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్ (ధాత్రి మధు) కు విజయవాడ కోర్టు మే 21వరకు రిమాండ్ విధించింది. మంగళవారం ఆయన్ను హైదరాబాద్లో అరెస్టు చేసిన పోలీసులు.. విజయవాడకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నేడు కోర్టులో హాజరు పరిచారు. దీంతో మధుకు న్యాయస్థానం 14 రోజుల పాటు రిమాండ్ విధించడంతో అతడిని పోలీసులు విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఏపీ పీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో కుంభకోణం కేసులో ఏ2గా ఉన్న క్యామ్సాన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్కు మధుసూదన్ డైరెక్టర్గా ఉన్నారు. ఏపీపీఎస్సీ అప్పటి కార్యదర్శి, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు మూల్యాంకనంలో భారీ అక్రమాలకు క్యామ్ సైన్ తెరలేపిందని, హాయ్ ల్యాండ్ వేదికగా మాన్యువల్ మూల్యాం కనమే చేపట్టలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. కానీ మూల్యాంకనం చేసినట్లుగా నమ్మించేందుకు అర్హత లేని వ్యక్తులు, అనామకులు, గృహిణులను తాత్కాలికంగా నియమించుకుని నాటకం నడిపించింది. వారిని పోలీసులు విచారించగా తాము జవాబు పత్రాలను కనీసం తెరిచి చూడలేదని, క్యామ్ సైన్ యాజమాన్యం చెప్పిన మార్కులు మాత్రమే వాటిపై నమోదు చేశామని వెల్లడించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్-10 పంచవటి కాలనీలోని క్యామ్ సైన్ మీడియా కార్యాలయంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు అధికారులు.. మధుసూదన్ను సుదీర్ఘంగా విచారించారు. ఈ కుంభకోణంలో ఆయన ప్రమేయంపై కీలక సమాచారం రాబట్టారు. విచారణ ముగిసిన అనంతరం మంగళవారం రాత్రి అతడిని అరెస్టు చేశారు.

# ప్రతి ఒక్కటీ ప్లానింగ్ ప్రకారమే..

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ మంగళవారం అర్ధరాత్రి మెరుపు దాడి జరిపి ఉగ్రవాదుల శిబిరాలను నాశనం చేసింది. ఉగ్రనాయకులను మట్టుబెట్టింది. ఒక్కసారిగా విరుచుకుపడ్డ యుద్ధవిమానాలు, మిస్సైల్స్ కురిపిస్తున్న బాంబుల మోతలు.. మెరుపులతో షాక్ తిన్న ప్రపంచం ఏం జరుగుతుందో? తెలుసుకునే లోపే ఆపరేషన్ విజయవంతంగా ముగించాయి మన రక్షణ దళాలు. అనూహ్యంగా జరిపిన ఈ మిలిటరీ స్ట్రైక్స్ గురించిన వివరాలు.. విశేషాలను భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు.

పాకిస్తాన్ లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు వారు తెలిపారు. కోట్లీలోని గుల్పూర్ టెర్రర్ క్యాంప్ పై దాడిని మన బలగాలు ఎంత వీరోచితంగా కొనసాగించాయో తెలపుతూ సోఫియా ఖురేషి వీడియో ప్రదర్శించారు. 'అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్. గుల్పూర్ టెర్రర్ క్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కి.మీ. దూరంలోనే ఉంటుంది. లష్కరే తోయిబాకు చెందినదిగా గుర్తించాం. రాజౌరి - పూంచ్ ప్రాంతాల్లో ఇందులోని ఉగ్రవాదులు యాక్టివ్ గా ఉన్నారు. ఇక్కడే 2023, 2024లో పూంచ్ దాడుల్లో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాదులు ట్రైనింగ్ పొందినట్లు మాకు సమాచారం ఉంది'' అని సోఫియా తెలిపారు.

**బ్రీఫింగ్ కూడా ప్లానింగ్ ప్రకారమే..**

ఈ మిలిటరీ బ్రీఫింగ్ లో కేంద్రం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నది. దాడి ఎంతా పక్కాగా చేసిందో.. ఈ బ్రీఫింగ్ విషయంలోనూ అంతే పక్కాగా వ్యవహరించింది. ఇందులో పాల్గొన్న భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి.. కశ్మీరీ పండిట్. ఈ ఆపరేషన్ ను వ్యూహాత్మక విజయంగా చూడటమే కాకుండా కలిసికట్టుగా చేసిన కృషిగా కేంద్రం చూపాలనుకున్నట్లు వెల్లడవుతోంది. మహిళలు నాయకత్వం వహిస్తారు.. ప్రతీకారం తీర్చుకుంటారని వెల్లడి చేయాలనుకుందని తెలుస్తోంది. పలువురు పర్యాటకులను వారి భార్యల ముందు చంపినదానికి కౌంటర్ గా ఈ ఇద్దరు మహిళలతో దాడి గురించి చెప్పించారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# సినిమా అప్పుడే అయిపోలేదు

- ఇది ఆరంభం మాత్రమే
- మనోజ్ నరవణే వ్యాఖ్యలు

**ఢిల్లీ, మే 7 :** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ.. 'సినిమా అప్పుడే అయిపోలేదు.. ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మరోవైపు మాజీ చీఫ్ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి మాట్లాడుతూ.. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు.

# అయినా.. పాక్ తీరు మారలేదు

## 15 మంది భారత పౌరుల మృతి

## కాల్పుల విరమణను యథేచ్ఛగా అధిగమిస్తున్న దాయాది

**శ్రీనగర్, మే 7:** భారత సైన్యం మంగళవారం అర్ధరాత్రి దాటాక 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడులు చేపట్టింది. దీంతో ఎల్ ఓసీ వద్ద కాల్పుల విరమణ ఒప్పందాన్ని తోసిరాజంటూ కాల్పులను ఉధృతం చేసింది. పాక్ రేంజర్లు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 15 మంది భారత పౌరులు మృతి చెందగా.. 43 మంది గాయపడినట్లు భారత సైన్యం వెల్లడించింది. పూంఛ్, తంగ్ ధర్ సెక్టార్లలో గత రాత్రి నుంచి పాక్ బలగాల కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ బలగాల కాల్పులకు పాల్పడుతోంది. మరోవైపు ఉగ్రస్థావరాలపై భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 70 మందికిపైగా ఉగ్రవాదులు మరణించినట్లు తెలుస్తోంది. మొత్తం 9 ఉగ్రస్థావరాలపై భారత సైన్యం దాడులు చేసింది.

# మద్యం కుంభకోణంలో... నిందితుడిగా ధనుంజయ రెడ్డి



**విజయవాడ:** వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఈ కేసులో నిందితులుగా సిట్ చేర్చింది. విజయవాడ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో సిట్ అధికారులు ఈ మేరకు మంగళవారం మెమో దాఖలు చేశారు. ఇప్పటివరకూ 30 మందిని ఈ కేసులో నిందితులుగా చేర్చారు. తాజాగా సమర్పించిన మెమోలో ధనుంజయరెడ్డిని ఏ31గా, కృష్ణమోహన్రెడ్డిని ఏ32గా, గోవిందప్ప బాలాజీని ఏ33గా పేర్కొన్నారు. ముడుపుల వసూళ్లకు వీలుగా మద్యం విధానాన్ని సిద్ధం చేయాలనే కుట్రకు రూపకల్పన, ముడుపుల వసూళ్ల నెట్వర్క్ నిర్వహణలో అప్పటి ప్రభుత్వ పెద్దల తరపున కీలక పాత్ర పోషించిన ప్రధాన నిందితుడు(ఏ1) రాజ్ కెసిరెడ్డి, వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత వి.విజయసాయిరెడ్డి తదితరులతో కలిసి ఈ ముగ్గురూ కుంభకోణంలో అన్ని స్థాయిల్లోనూ భాగస్వాములయ్యారని, మద్యం సిండికేట్లో వీరిదీ ప్రధాన పాత్రేనని సిట్ ఇప్పటికే గుర్తించింది. ఇప్పటివరకూ అరెస్టైన నలుగురు నిందితుల రిమాండు రిపోర్టుల్లోనూ.. కుంభకోణంలో ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్రెడ్డి, గోవిందప్ప బాలాజీల ప్రమేయం గురించి సిట్ స్పష్టంగా వెల్లడించింది. ఈ ముగ్గురూ సాక్షులను, కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉండటంతో వారిని నిందితులుగా చేర్చింది. వీరి ద్వారానే జగన్కు ముడుపులుఅత్యధికంగా ఆర్డర్లు కట్టబెట్టిన మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి రాజ్ కెసిరెడ్డి బృందం ప్రతి నెలా రూ.50-60 కోట్ల మేర ముడుపులు వసూలు చేసి... కృష్ణమోహన్రెడ్డి, గోవిందప్ప బాలాజీ ద్వారా నాటి సీఎం జగన్కు చేర్చేవారని.. ఇప్పటికే సిట్ దర్యాప్తులో గుర్తించింది. అప్పట్లో సీఎంవోలో కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారి.. ధనుంజయరెడ్డి కూడా ఈ మద్యం సిండికేట్లో భాగస్వామేనని సిట్ తేల్చింది. ముడుపులతో అతనికీ సంబంధాలున్నట్లు గుర్తించింది. రిమాండు రిపోర్టుల్లో వీరి ప్రస్తావన రావటంతోనే ఈ ముగ్గురూ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ వారికి ఎలాంటి ఉపశమనమూ లభించలేదు. సిట్ విచారణకు సహకరించకుండా ఈ ముగ్గురూ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. సీఎంవోలో అపరిమిత అధికారాలు...విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిది ఉమ్మడి కడప జిల్లా. గతంలో వై.ఎస్.రాజశేఖరరెడ్డి కోటరీలో కీలకంగా ఉండేవారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే... సీఎంవో కార్యదర్శిగా ధనుంజయరెడ్డిని నియమించారు. అది మొదలు ఐదేళ్ల పాటు అపరిమితమైన అధికారాలు చెలాయించారు. జగన్ తరపున అనేక వ్యవహారాలు చక్కబెట్టారు. మద్యం కుంభకోణంలో ఇతని పాత్రపై సిట్ ఇప్పటికే ఆధారాలు సేకరించింది.



## చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు మోదీ పోరాటం ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలి'' అని పవన్ అన్నారు.

## వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్.. మోదీ

(మొదటి పేజీ తరువాయి)

మాటలతో కలిపి 54 సెకన్ల నిడివి కలిగిన వీడియోను ఆయన పంచుకున్నారు. అంతకుముందు ఈ అంశంపై ట్వీట్ చేసిన లోకేశ్ ''భారతదేశ సార్వభౌమత్వాన్ని పరీక్షించేందుకు ధైర్యం చేసేవారికి ఇదో గట్టి సందేశం. ప్రధాని నరేంద్ర మోదీ దఢమైన నాయకత్వంలో భారత్ అచంచలమైన దఢ సంకల్పంతో కచ్చితంగా ప్రతిదాడి చేస్తుంది. ప్రధాని మోదీకి హదయపూర్వక అభినందనలు. ఆయన ధైర్యం, దేశ భద్రత పట్ల అంకితభావం.. పాక్‌ను భయభ్రాంతులకు గురిచేశాయి. భారతీయులందరూ గర్వపడేలా చేశాయి. భారత్ ఐక్యంగా ఉంది. ఈ భూమిపై ఏ శక్తీ మన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదు'' అని పేర్కొన్నారు.

## 'ఆపరేషన్ సిందూర్'.. ప్రపంచ నేతల స్పందన

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తుంది. శాంతి, స్థిరత్వంతో భవిష్యత్తు ప్రయోజనాల కోసం వ్యవహరించాలని ఇరు దేశాలను కోరుతున్నాం. ప్రశాంతంగా ఉంటూ సంయమనం పాటించాలి. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలకు దూరంగా ఉండాలని భారత్, పాకిస్థాన్‌లను కోరుతున్నాం' - చైనా

'ఆత్మ రక్షణ కోసం భారత్ దాడి చేస్తోంది. అమాయకులపై దాడి చేసి దాక్కోవడం కుదరదనే విషయాన్ని ఉగ్రవాదులు తెలుసుకోవాలి. భారత్‌కు మా మద్దతు ఉంటుంది' - భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్

'భారత్- పాకిస్థాన్‌ల మధ్య పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాం. శాంతియుత పరిష్కార దిశగా చర్చలు జరపాలి' - అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో

'రెండు దేశాల సైనికులు సంయమనం పాటించాలి' - ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్

'భారత్-పాక్ మధ్య ఘర్షణలను ప్రపంచం భరించలేదు. సంయమనం పాటించాలి. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలి. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలి' - యూఏఈ ఉప ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్

### ఓఎంసీ కేసు..

## ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంలో చుక్కెదురు

**ఢిల్లీ:** ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి కి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా పక్కన పెట్టింది. 3 నెలల్లో మరోసారి విచారణ జరపాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా మరోసారి విచారణ చేపట్టాలని స్పష్టం చేసింది. 2022లో హైకోర్టు శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేసిన విషయం తెలిసిందే. ఆ డిశ్చార్జ్ పిటిషన్ప హైకోర్టు నిర్ణయాన్ని తాజాగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నిందితులకు మంగళవారం హైదరాబాద్లోని సీబీఐ కోర్టు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితులైన గాలి జనార్దనరెడ్డితో పాటు బి.వి.శ్రీనివాసరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్లకు ఒక్కొక్కరికి కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు.

# నేటి నుంచి సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

- సిపిఎం అగ్రనేతలు ఎంఏ బేబీ, బీవి రాఘవులు రాక
- జిల్లా కార్యదర్శి వి. నాగరాజు




**తిరుపతి, మే 7 మనం న్యూస్ :** తిరుపతిలో ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతాయని, సమావేశాలకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, పోలీస్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు తెలిపారు. బుధవారం వేమన విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో పాతికేళ్ల తర్వాత రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశాలకు ప్రతి ఒక్క కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా అడుగులు వేయాలన్నారు. కానీ కూటమి ప్రభుత్వం పేద ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్పొరేట్ శక్తులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నాయని ఆరోపించారు. పేదల సమస్యలను అలాగే ఉన్నాయని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం అమరావతి

శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. ముఖ్యంగా విభజన హామీలు పూర్తిగా విస్మరించిందన్నారు. వెనకబడిన రాయలసీమ అభివృద్ధికి పైసా నిధులు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా గురించి మాట్లాడకుండా దాటవేయడం దారుణం అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చర్యలను ఆపి, ప్రభుత్వం నడిపించాలని కోరారు. ప్రధాన ప్రతిపక్షం వైసీపీ పార్టీ సమస్యలపై పోరాటాలు చేయడం లేదని సిపిఎం మాత్రమే ప్రజల సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తుందని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు నియోజకవర్గంలో పేదల ఇల్లు పూజ చేసిన తర్వాత కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాధ్యత రహితంగా ఉందని విమర్శించారు.రాష్ట్రంలో పేదల సమస్యలు పరిష్కారం కావడం లేదని దందాలు పెరిగాయని అవినీతి విచ్చలవిడిగా ఉంటే నియంత్రించడం విఫలమైందన్నారు. రాష్ట్రంలో కోటి మందిపై కార్మికులు చాలి చాలని చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధరలు పెరిగిన వారి సమస్యలపై పోరాటం చేపట్టాలని సిపిఎం భావిస్తుందన్నారు. రైతాంగం గిట్టుబాటు ధరలు లేక వ్యవసాయం తలకు మించిన భారంగా మారిందన్నారు. వ్యవసాయ కూలీలు , కౌలు రైతులు, ఎదుర్కొంటున్నారని సమస్యలపై సిపిఎం పలు సందర్భాల్లో ఆందోళన చేసామన్నారు.

**తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలి:**

తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు వెచ్చించకూడదు అని బిజెపి నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రోజుకు లక్ష మంది తిరుపతికి యాత్రికులు రాకపోకలు సాగిస్తున్నారని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినిందన్నారు. దాన్ని గురించి పట్టించుకోకుండా బిజెపి నేతలు టీటీడీ నిధులు నగర అభివృద్ధికి వాడకూడదు అని చెప్పడం మంచిది కాదన్నారు. తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించకుండా దేశంలో ఇతర ప్రాంతాల్లో కళ్యాణ మండపాల నిర్మాణం పేరుతో నిధులు మళ్లించడం అన్యాయం అన్నారు. తిరుపతిలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే సిమ్స్ ,బర్డ్, రుయా, మెటర్నిటీ ఆసుపత్రికి నిధులు సక్రమంగా కేటాయించడం లేదని పేదలకు ఉచిత వైద్యం కూడా చేయడం లేదని, పేదలు వైద్యం చేయించుకోవాలంటే లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి పెట్టుకోలేనివారు ఉన్నారన్నారు. గరుడ వారిది నిర్మాణాన్ని కూడా బిజెపి అడ్డుకోవడం జరిగిందన్నారు. తిరుపతి పారిశుద్ధ్యానికి టిటిడి నిధులు వెచ్చించాలని దీనికి కూడా బిజెపి అడ్డుకోవడం అన్యాయమన్నారు. తిరుపతి అభివృద్ధికి బిజెపి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని ప్రజలు గమనించాలని కోరారు. కూటమి ప్రభుత్వం బిజెపి చెప్పినట్లు వినడం మంచిది కాదన్నారు. గత ప్రభుత్వాలయంలో అంగన్వాడీలు 42 రోజులు పాటు సమ్మె చేశారని వారి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు దీంతో పాటు మున్సిపల్ కార్మికులు విద్యుత్, ఆశ, మధ్యాహ్నం భోజనం ,ప్రభుత్వ,, ప్రైవేట్ రంగాల్లో పనిచేసిన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రానున్న రోజుల్లో సిపిఎం చేపట్టబోయే పోరాటాలకు కలిసి వచ్చే శక్తులును కలుపుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని చెప్పారు.

**నేడు ప్రదర్శన బహిరంగ సభ :**

సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు సందర్భంగా ఈనెల ఎనిమిదో తేదీన రాష్ట్ర కార్యదర్శి వర్గం జరగనుంది. అదే రోజు సాయంత్రం మూడున్నర గంటలకు ఎమ్మెస్ సుబ్బలక్ష్మి విగ్రహం నుంచి భారీ ప్రజా ప్రదర్శన తర్వాత కచిఫ్ ఆడిటోరియంలో సభ నిర్వహిస్తున్నట్లు నేతలు తెలిపారు ఈ సమావేశాలకు సిపిఎం అగ్ర నేతలు హాజరవుతారు 8,9, 10వ తేదీలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం పలవల్లి రామకృష్ణారెడ్డి హాల్లో జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు టి సుబ్రమణ్యం, ఎస్ జయచంద్ర, ఆర్ లక్ష్మి, పి సాయి లక్ష్మి, మాధవ పి. వేణు గోపాల్, రవి పాల్గొన్నారు.



# అశ్వవాహనంపై వరునిగా అలరించిన శ్రీనివాసుడు

- వైభవోపేతంగా రెండో రోజు పద్మావతి పరిణయోత్సవం

**తిరుమల, మే 7 మనం న్యూస్ :** తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో జరుగుతున్న శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు రెండో రోజు వైభవంగా జరిగాయి.

శ్రీ పద్మావతీ శ్రీనివాసుల పరిణయోత్సవ మహోత్సవంలో రెండవ రోజైన వైశాఖశుద్ధ దశమి తిథి అలనాటి వివాహ సుముహూర్త దినమని పురాణ ప్రశస్తి.

కనుక ఈ మూడు రోజుల పద్మావతీ పరిణయోత్సవంలో రెండవ రోజుకు ప్రత్యేకత ఉంది.

బుధవారం సాయంత్రం శ్రీ మాలయప్ప స్వామివారు అశ్వవాహనాన్ని అధిరోహించి సకల సార్వభౌమాధికార లాంఛనాలతో బయలుదేరి, వెంట వేరు వేరు బంగారు తిరుచ్చీలపై శ్రీదేవి మరియు భూదేవి అనుసరించగా నారాయణగిరి ఉద్యానవనానికి చేరుకున్నారు.

మొదటిరోజు మాదిరే శ్రీ స్వామివారికి అమ్మవార్లకు ఎదుర్కోలు, పూలబంతులాట, నూతన వస్త్రధారణ తదితర కార్యక్రమాలు పూర్తయిన తరువాత కొలువు జరిగింది. ఈ కొలువులో చతుర్వేద పారాయణం అనంతరం, అమృత వర్షిణి, హిందూస్థాని,ఆనంద భైరవి, కళ్యాణి, దర్బార్ రాగాలలో వాయిద్య విన్యాసాలు, శ్రీ పద్మావతి శ్రీనివాస దివ్య వివాహ ఘట్ట హరికథా పారాయణం, అన్నమాచార్య సంకీర్తన వైభవం ఇత్యాది కార్యక్రమాలు రసరమ్యంగా నిర్వహించారు.

ఆ తరువాత శ్రీవారు దేవేరులతో పల్లకినెక్కి తిరువీధులగుండా ఊరేగుతూ ఆలయలోకి ప్రవేశం చేశారు.

ఈ ఉత్సవం కారణంగా శ్రీవారి ఆలయంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

**రేణిగుంట, మే 7 మనం న్యూస్ :** తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన నిమిత్తం నేటి బుదవారం రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మరియు ఆర్టిజీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ గారికి ఘన స్వాగతం లభించింది.

రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్, ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, నగరి, వెంకటగిరి, సత్యవేడు, గూడూరు ఎమ్మెల్యే లు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుదీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, గాలి భానుప్రకాష్, కురుకొండ్ల రామకృష్ణ, చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, చూడ చైర్ పర్సన్ కటారి హేమలత, తదితర అధికారులు ప్రజాప్రతినిధుల మంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం మంత్రి రోడ్డు మార్గాన సత్యవేడుకు బయల్దేరి వెళ్ళారు.



# నేడు శ్రీ సిటీలో ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేష్

**శ్రీ సిటీ, మే 7 మనం న్యూస్ :** ప్రపంచ ఎలక్ట్రానిక్ రంగంలో దిగ్గజమైన ఎల్ జి కంపెనీ రేపు సుమారు 5 వేల కోట్ల రూపాయల పైబడిన పెట్టుబడితో దేశంలో తన మూడవ యూనిట్ ను శ్రీ సిటీలో ఏర్పాటు




చేయనున్న సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఆర్ టి జి శాఖ మంత్రి నారా లోకేష్ గారు రేపు భూమి పూజ చేయనున్నారు. ఎల్జీ కంపెనీ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర ఎలక్ట్రానిక్ ఐటి విద్యాశాఖ మంత్రి మంత్రి లోకేష్ వస్తుండడంతో నేడు ముందస్తు ఏర్పాట్లను శ్రీ సిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, ఎల్జీ కంపెనీ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్.

# నిర్ణీత సమయంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు

- కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి, మే 7 మనం న్యూస్ :** స్మార్ట్ సిటీ లో భాగంగా నగరంలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, స్మార్ట్ సిటీ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి తో కలసి సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, చైర్మన్ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు అన్ని అనుమతులు మంజూరు చేశామని అన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని గడువు లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఏఈకాం ప్రతినిధులు బాలాజి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రత కాపాడేందుకు ప్రయివేటు వ్యక్తులకు భూములు ఇవ్వం

- టీటీడీ బోర్డు సమావేశంలో నిర్ణయం

**తిరుపతి, మే 7 మనం న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఏడుకొండలకు ఆనుకొని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించరాదని నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బుధవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇది వరకే తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలోని సర్వే నెం.604లో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ (ఏపీటీఏ) కు చెందిన 24.68 ఎకరాల భూమిని టీటీడీకి బదలాయించాలని గతంలో టిటిడి బోర్డు నిర్ణయం తీసుకోవడమైనది. ఆ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ సర్వే నెం.588-ఏ లో ఉన్న టీటీడీకి చెందిన 24.68 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏ బదలాయింపునకు టిటిడి బోర్డు ఆమోదం తెల్పడమైనది.



- అదేవిధంగా తిరుపతి రూరల్ లోని సర్వే నెం.604లోని ఏపీటీఏకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టీటీడీకి బదలాయించడం, దానికి బదులుగా తిరుపతి అర్బన్ లోని సర్వే నెంబర్ 588-ఏ లోని టీటీడీకి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని టిటిడి బోర్డు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు వి.ప్రశాంతి రెడ్డి, పనబాక లక్ష్మి, జాస్తి పూర్ణ సాంబశివరావు, నన్నపనేని సదాశివరావు, ఎం.శాంతారామ్, టి.జానకీదేవి, జీ.భానుప్రకాష్ రెడ్డి పాల్గొనగా, వర్చువల్ మీటింగ్ లో జ్యోతుల నెహ్రూ, ఎం.ఎస్. రాజు, ఎస్ నరేష్ కుమార్, సుచిత్ర ఎల్లా, ఎన్.నర్సిరెడ్డి, ఎ.మునికోటేశ్వర రావు, దేవాదాయ శాఖ సెక్రటరీ వినయ్ చంద్, కమిషనర్ రామచంద్ర మోహన్ పాల్గొన్నారు.

# వైభవంగా తిరుపతి గంగమ్మ జాతర

- భక్తుల బైరాగి వేషధారణ

**తిరుపతి, మే 7 మనం న్యూస్ :** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో బుధవారం గంగమ్మ జాతర సందర్భంగా భక్తులు బైరాగి వేషం ధరించి అమ్మవారికి మొక్కులు చెల్లించి దర్శనం పొందారు. ఇది అనాదిగా వస్తున్న



సంప్రదాయం. తొలి రోజు భక్తులు బైరాగి వేషంతో అమ్మవారిని పూజించడం జాతరలో ప్రత్యేక ఆచారం. తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ఆలయానికి విచ్చేసి ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని అన్నారు. ఆలయ ఈవో జయకుమార్ మాట్లాడుతూ, పాలెగాళ్ల అరాచకాలను అరికట్టేందుకు అవతరించిన దేవతగా భక్తులు గంగమ్మను భావిస్తారు. భక్తులు ప్రతిరోజూ భిన్నమైన వేషాలు - బైరాగి, బండ, తోటి, దొర, మాతంగి, సున్నపుకుండలు వేషాలు ధరించి అమ్మవారికి మొక్కులు చెల్లించి ఆశీస్సులు పొందవచ్చునని కోరుచున్నాము. ఈ వేషధారణ భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తుందిని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు వేప మండలు పట్టుకోవడం, ఒకరినొకరు తిట్టుకోవడం వంటి సంప్రదాయాలను పాటించడం విశేషం. ఆచారాలు, సంప్రదాయ వేషాలతో గంగమ్మ తల్లిని సంతోషపెట్టేతే అనుగ్రహిస్తారని భక్తుల నమ్మకం. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించడం, ఆలయం భక్తులతో కిటకిటలాడటం ఈ జాతర వైభవం ప్రాముఖ్యత తెలియజేస్తున్నది.

# భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్/వర్ధన్నపేట మే 7 మనం ప్రతినిధిః** భూ భారతి చట్టం ద్వారా భూసమస్యలను పరిష్కరించుకుని గ్రామాలను భూ సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.భూ భారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలన్నారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలవుతున్న వర్ధన్నపేట మండలం కట్రియాల, ఇల్లంద గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సుల్లో పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసి, భూ సమస్యలపై రైతులు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు



చేయడమైనది.బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకున్నారు. భూ భారతిపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్ధన్నపేటను పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డుల తప్పులు, విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, సర్వే నంబర్ల మిస్సింగ్, పట్టా పాస్ పుస్తకాలు లేక పోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసు లు, హద్దుల నిర్ధారణ, పార్ట్ -బీ కింద చేర్చిన భూ ముల తదితర దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్‌ను పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్లో గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టార్పాలిన్ అందుబాటులో ఉంచుకొని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రావాణా జరిగేలా చూడాలని మిల్లర్లకు సూచించారు.ఈ కార్యక్రమాల్లో డిఆర్ఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తహసీల్దార్ విజయసాగర్, ఆర్డీఓ కార్యాలయ ఏవో రమేష్ సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది స్వప్నాలకు ఆర్థిక ఊతం 'ముద్ర'



ఏదేశ ఆర్థిక వ్యవస్థకైనా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు ఆయువుపట్టు వంటివి. ఇవి కేవలం ఉపాధి అవకాశాల సృష్టికర్తలు మాత్రమే కాదు, స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు ఊపిరినిచ్చి, దేశ సమగ్రాభివృద్ధికి కీలక భూమిక పోషిస్తాయి. భారతదేశంలో ఈ రంగంలో అత్యధిక వాటా కలిగిన వీధి వ్యాపారులు, చిన్న దుకాణదారులు, కుటీర పరిశ్రమలు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు వంటి సూక్ష్మ యూనిట్లు దీర్ఘకాలంగా బ్యాంకింగ్ వ్యవస్థ నుండి రుణాలను పొందడంలో ఒక తీవ్రమైన సమస్యను ఎదుర్కొన్నాయి. బ్యాంకులు సాధారణంగా పెద్ద రుణాలకు తగిన పూచీకత్తు చూపించగలిగిన వారికే ప్రాధాన్యతనివ్వడంతో ఈ చిన్న వ్యాపారుల ఆర్థిక అవసరాలు తీరక వారి వ్యాపారాలు ఎదగలేకపోయాయి. ఈ దుస్థితిని రూపుమాపి, అసంఘటిత రంగంలోని ఈ 'నిధులు అందని' విభాగానికి ఆర్థిక చేయూతనివ్వాలనే దృఢ సంకల్పంతో కేంద్రప్రభుత్వం 'ప్రధానమంత్రి ముద్ర యోజన' ను ప్రారంభించింది.

**'ముద్ర' ఆర్థిక చేరిక దిశగా ఒక కీలక అడుగు**

భారతదేశంలో అసంఘటిత రంగం అతి పెద్దది. కోట్లాది మంది జీవనోపాధికి ఆధారం. ఈ రంగంలోని వ్యాపారులకు అధికారిక ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం లేకపోవడం వల్ల వారు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి, కొత్త సాంకేతికతను పొందడానికి, కొత్త ఉద్యోగాలు సృష్టించడానికి అవసరమైన ఆర్థిక వనరులను పొందలేకపోయారు. ఇది ఆర్థిక అసమానతలను పెంచడమే కాకుండా, దేశ సమగ్ర ఆర్థిక వృద్ధికి అవరోధంగా నిలిచింది. ఈ పరిస్థితిని మార్చి, అసంఘటిత రంగాన్ని ఆర్థిక వ్యవస్థలో భాగం చేసి, వారికి సులభంగా, సరసమైన వడ్డీ రేట్లతో రుణాలు అందించడం ద్వారా వారి ఆర్థిక సాధికారతను సాధించాలనేది ముద్ర యోజన వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇది ఆర్థిక చేరిక లక్ష్య సాధనలో ఒక ముఖ్యమైన ముందడుగు.

**'ముద్ర యోజన ' లక్ష్యాలు**

ప్రధానమంత్రి ముద్ర యోజన 2015 ఏప్రిల్ 8న ప్రారంభమైంది. దీని ప్రాథమిక లక్ష్యం సూక్ష్మ, చిన్న తరహా వ్యాపారాలకు రూ.10 లక్షల వరకు పూచీకత్తు అవసరం లేని రుణాలను అందించడం. ఈ పథకాన్ని పర్యవేక్షించడానికి, అమలు చేసే ఆర్థిక సంస్థలకు రీఫైనాన్స్ (పునరావృత రుణ సహాయం) అందించడానికి మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ అండ్ రీఫైనాన్స్ ఏజెన్సీ లిమిటెడ్ (ఎంయుడిఆర్ఏ - ముద్ర) సంస్థను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, సూక్ష్మ ఆర్థిక సంస్థలు వంటివి ముద్ర రుణాలను లబ్ధిదారులకు అందిస్తాయి. వ్యాపార అవసరాలకు అనుగుణంగా, ముద్ర యోజన కింద రుణాలను మొదట్లో మూడు వర్గాలుగా విభజించారు: శిశు: కొత్తగా వ్యాపారం ప్రారంభించే వారికి రూ.50,000 వరకు రుణాలు. కిశోర్ : ఇప్పటికే ఉన్న వ్యాపారాల విస్తరణకు రూ.50,001 నుండి రూ.5,00,000 వరకు రుణాలు. తరుణ్ : వృద్ధి చెందిన వ్యాపారాల ఆధునీకరణకు రూ.5,00,001 నుండి రూ.10,00,000 వరకు రుణాలు.

**గరిష్ట పరిమితి పెంపు:**

కేంద్ర బడ్జెట్ 2024-25లో చేసిన ప్రకటన మేరకు అక్టోబర్ 2024 నుండి ముద్ర రుణాల గరిష్ట పరిమితిని రూ.10 లక్షల నుండి రూ.20 లక్షలకు పెంచారు. దీనితో పాటు, తరుణ్ కేటగిరీ కింద రుణాలు తీసుకుని విజయవంతంగా తిరిగి చెల్లించిన వారికి ఉద్దేశించిన 'తరుణ్ ప్లస్' అనే కొత్త కేటగిరీని ప్రవేశపెట్టారు, దీని కింద రూ.10 లక్షల నుండి రూ.20 లక్షల వరకు రుణాలు పొందవచ్చు. రూ.20 లక్షల వరకు రుణాలకు కూడా క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ఫర్ మైక్రో యూ నిట్స్ (సిజిఎఫ్ఎంయు) కింద గ్యారెంటీ లభిస్తుంది. ఇది పూచీకత్తు భారాన్ని తగ్గిస్తుంది.

**లబ్ధిదారుల అర్హత :**

భారతీయ పౌరులై ఉండి, తయారీ, వ్యాపారం, సేవలు రంగాలలో లేదా వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలలో (పంట సాగు మినహా) నిమగ్నమైన లేదా నిమగ్నం కావాలనుకునే సూక్ష్మ, చిన్న తరహా వ్యాపార యూనిట్ల యజమానులు అర్హులు. వీధి వ్యాపారులు, చిన్న దుకాణదారులు, రిపేర్ షాపుల నిర్వాహకులు, రవాణా వాహనాల యజమానులు (ఆటో రిక్షా, ట్రక్కులు మొదలైనవి), చిన్న తయారీ యూనిట్లు, చేతివృత్తుల కళాకారులు, సర్వీసు ప్రొవైడర్లు (ఉదాహరణకు, బార్బర్ షాపులు, బ్యూటీ పార్లర్లు, టైలర్లు), ఆహార విక్రయ యూనిట్లు, పండ్లు, కూరగాయల విక్రయదారులు, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, చేపల పెంపకం, పండ్లు, కూరగాయల గ్రేడింగ్, ప్యాకేజింగ్ వంటి వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు ముద్ర రుణాల పరిధిలోకి వస్తాయి. వ్యక్తులు, భాగస్వామ్య సంస్థలు, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు కూడా సూక్ష్మ లేదా చిన్న తరహా పరిధిలో ఉంటే రుణం పొందవచ్చు.

**ప్రగతి పథంలో ముద్ర**

ముద్ర యోజన దేశవ్యాప్తంగా అద్భుతమైన ప్రగతిని సాధించి, కోట్లాది మంది జీవితాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకువచ్చింది. ఏప్రిల్ 2025 వరకు అందుబాటులో ఉన్న అధికారిక గణాంకాలు ఈ పథకం యొక్క విస్తృత ప్రభావాన్ని తెలియజేస్తున్నాయి:

పథకం ప్రారంభం నుండి ఇప్పటివరకు సుమారు 52 కోట్లకు పైగా రుణ ఖాతాలు (లబ్ధిదారులుగా పరిగణిం చవచ్చు) ఏర్పడ్డాయి. ఇది దేశ జనాభాలో గణనీయమైన భాగాన్ని ఈ పథకం చేరిందని సూచిస్తుంది. ఈ రుణాల ద్వారా సుమారు రూ.33 లక్షల కోట్ల రూపాయలకు పైగా రుణాలు మంజూరు చేయబడ్డాయి. ఇది సూక్ష్మ వ్యాపార రంగంలోకి ప్రవహించిన భారీ ఆర్థిక వనరులను తెలియజేస్తుంది. సామాజిక న్యాయం, సాధికారత దృష్ట్యా ముద్ర ఒక గేమ్ ఛేంజర్. మొత్తం లబ్ధిదారులలో సుమారు 68% మంది మహిళలే ఉన్నారు. ఇది మహిళలు తమ స్వంత వ్యాపారాలను స్థాపించి, ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడానికి ముద్ర ఎంతగానో తోడ్పడిందో స్పష్టం చేస్తుంది. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులు వంటి సామాజికంగా బలహీన వర్గాలు కూడా ఈ పథకం ద్వారా అధికంగా లబ్ధి పొందాయి. సుమారు 50% - 51% మందికి పైగా లబ్ధిదారులు ఈ వర్గా లకు చెందినవారే. పంపిణీ అయిన రుణ ఖాతాల సంఖ్యలో సుమారు 78% వరకు శిశు కేటగిరీ (రూ.50,000 లోపు) కిందే ఉన్నాయి. ఇది పథకం తన ప్రాథమిక లక్ష్యమైన అత్యంత అట్టడుగు స్థాయి, కొత్తగా వ్యాపారం ప్రారంభించే వారికి చేరుకోవడంలో విజయం సాధించిందని తెలుపు తుంది. అయితే రుణాల మొత్తం విలువలో కిశోర్, తరుణ్ కేటగిరీల వాటా కూడా గణనీయంగానే ఉంది. ఈ గణాంకాలు ముద్ర యోజన కేవలం లక్ష్యాలకు పరిమితం కాకుండా నిజం గా క్షేత్ర స్థాయిలో కోట్లాది మంది సామాన్యుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిందని నిరూపిస్తున్నాయి.

**అమలు యంత్రాంగం:**

ముద్ర యోజనను కేంద్ర ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు అమలు చేయదు. దీని అమలు బాధ్యతను ముద్ర లిమిటెడ్ పర్యవేక్షిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ముద్ర లిమిటెడ్కు అవసరమైన మూలధనం, రీఫైనాన్సింగ్ నిధులను కేటాయిస్తుంది. బ్యాంకులు, ఎన్బీఎఫ్సీలు, ఎంఎఫ్ఐలు వంటివి ఈ నిధులను ఉపయోగించి క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేస్తాయి. పథకం విజయంలో బ్యాంకుల క్రియాశీలక పాత్ర అత్యంత కీలకం. వారి విస్తృత నెట్వర్క్, క్షేత్ర స్థాయి కార్యకలాపాలు పథకాన్ని సామాన్యుల చెంతకు చేర్చాయి.ముద్ర యోజన కింద రుణాలపై ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం నుండి సబ్సిడీ అంటూ ఏమీ లేదు. ఇది ఒక రుణ పథకం, సబ్సిడీ పథకం కాదు. అయితే ముద్ర లిమిటెడ్ ద్వారా బ్యాంకులకు తక్కువ వడ్డీకి రీఫైనాన్స్ లభించడం, రూ.20 లక్షల వరకు రుణాలకు క్రెడిట్ గ్యారెంటీ కల్పించడం వంటి చర్యల ద్వారా రుణాలపై వడ్డీ రేట్లు సాధ్యమైనంత వరకు సరసంగా ఉండేలా ప్రభుత్వం పరోక్షంగా సహాయ పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పథకంపై అవగాహన కల్పించడంలో, లబ్ధిదారులను గుర్తించడంలో, రుణ మేళాలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**ముందంజలో ఉన్న రాష్ట్రాలు**

మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి ఆర్థికంగా చురుగ్గా ఉండే రాష్ట్రాలతో పాటు, బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు కూడా లబ్ధిదారుల సంఖ్యలో ముందంజలో ఉన్నాయి. మొత్తం రుణాల పంపిణీలో ఏ బ్యాంకు ముందుంది అనేది నిర్దిష్ట కాల వ్యవధిలో మారుతుంది, కానీ ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ విస్తృత నెట్వర్క్ కారణంగా సింహభాగం పంపిణీ చేస్తున్నాయి. మన తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు కూడా ముద్ర యోజన అమలులో చురుగ్గా పాల్గొంటున్నాయి. స్వయం సహాయక బృందాలు, చిన్న వ్యాపారుల ద్వారా ఈ రాష్ట్రాలు గణనీయమైన ప్రగతిని సాధించాయి. అనేక మంది మహిళలు, సాంప్రదాయ వృత్తుల వారు ఇక్కడ ముద్ర రుణాల ద్వారా లబ్ధి పొందారు. జాతీయ స్థాయిలో తెలుగు రాష్ట్రాలు కూడా పథకం విజయానికి తమదైన తోడ్పాటును అందిస్తున్నాయి.

**ఎదురవుతున్న సవాళ్లు**

ముద్ర యోజన గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ అమలులో కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోంది. పూచీకత్త లేని రుణాలు, చిన్న మొత్తంలో అధిక సంఖ్యలో ఖాతాలు నిర్వహించడం వల్ల బ్యాంకుల నిరర్థక ఆస్తులు పెరిగే ప్రమాదం ఉందని ఒక ప్రధాన విమర్శ. రుణాల సక్రమ వినియోగం, తిరిగి చెల్లింపులో కొందరు లబ్ధిదారులు విఫలమవుతున్నారు. అలాగే, అధిక శాతం రుణాలు శిశు కేటగిరీ కిందే మంజూరు కావడం వల్ల, ఇవి నిజమైన వ్యాపార విస్తరణకు సరిపోవని, కేవలం చిన్నపాటి అవసరాలకే సరిపోతాయని, కిశోర్ , తరుణ్ కేటగిరీ రుణాల లభ్యత ఇంకా ఆశించిన స్థాయిలో లేదని విమర్శలున్నాయి. మారుమూల ప్రాంతాల్లో పథకంపై పూర్తి అవగాహన లోపం, బ్యాంకుల వద్ద దరఖాస్తు ప్రక్రియ సంక్లిష్టంగా ఉండటం, అవసరమైన పత్రాల సేకరణలో ఇబ్బందులు ఇతర సవాళ్లు. రుణం పొందిన తర్వాత వ్యాపార నిర్వహణపై తగిన మార్గదర్శకత్వం, పర్యవేక్షణ లోపం వల్ల నిధులు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. బ్యాంకర్లలో చిన్న రుణ ఖాతాల నిర్వహణ పట్ల సంకోచం కూడా ఒక అడ్డంకిగా మారుతోంది.

**పరిష్కార మార్గాలు:**

ముద్ర యోజనపై కొన్ని విమర్శలున్నా దాని ఆవశ్యకత, సాధించిన ప్రగతి అభినందనీయం. ఈ పథకాన్ని మరింత విజయవంతం చేయడానికి సవాళ్లను అధిగమించడం ముఖ్యం. ఇందుకోసం కొన్ని చర్యలు చేపట్టాలి. అవి

అవగాహన పెంపుదల, సరళీకరణ: స్థానిక భాషల్లో, డిజిటల్ మాధ్యమాలతోపాటు క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. దరఖాస్తు ప్రక్రియను మరింత సరళతరం చేయాలి, ఆన్లైన్ పోర్టల్స్ ను మెరుగుపరచాలి.

బ్యాంకర్లకు మద్దతు, శిక్షణ: ఎన్పీఏ రిస్కును తగ్గించడానికి బ్యాంకర్లకు అవసరమైన మద్దతు, నిర్వహణలో శిక్షణ ఇవ్వాలి. చిన్న రుణ ఖాతాల నిర్వహణకు వారి పని భారాన్ని తగ్గించడానికి సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించాలి. కిశోర్, తరుణ్ రుణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

పర్యవేక్షణ, సహాయక వ్యవస్థ బలోపేతం: రుణం పొందిన తర్వాత వ్యాపార నిర్వహణపై, ఆర్థిక ప్రణాళికపై కనీస మార్గదర్శకత్వం అందించాలి. రుణాల సక్రమ వినియోగాన్ని పర్యవేక్షించడానికి, తిరిగి చెల్లింపులను ట్రాక్ చేయడానికి ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

నైపుణ్య శిక్షణతో అనుసంధానం: ముద్ర రుణాలను స్వయం ఉపాధికి సంబంధించిన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలతో అనుసంధానించడం ద్వారా లబ్ధిదారులు వ్యాపారం ప్రారంభించడానికి అవసరమైన నైపుణ్యాలు, ఆర్థిక సహాయం రెండూ ఒకేసారి పొందేలా చూడాలి.

రాష్ట్ర ప్రభుత్వాల క్రియాశీలక పర్యవేక్షణ: రాష్ట్ర స్థాయిలో పథకం అమలును నిరంతరం పర్యవేక్షిస్తూ, బ్యాంకులు, లబ్ధిదారుల మధ్య సమన్వయం లోపాలను సరిదిద్దడానికి వేగంగా స్పందించాలి.

**విప్లవాత్మక పథకం:**

ప్రధానమంత్రి ముద్ర యోజన భారతదేశ ఆర్థిక ప్రస్థానంలో ఒక విప్లవాత్మక పథకం. ఇది అసంఘటిత రంగానికి ఆర్థిక భద్రతను కల్పించి కోట్లాది మంది సామాన్య పౌరులను కేవలం ఉద్యోగస్తుల స్థాయి నుండి వ్యవస్థాపకులుగా ఎదిగే అవకాశాన్ని కల్పించింది. రూ.33 లక్షల కోట్లకు పైగా రుణాల పంపిణీ, 52 కోట్లకు పైగా రుణ ఖాతాలు, ముఖ్యంగా మహిళలు, బలహీన వర్గాలకు చేరిన ప్రయోజనాలు ఈ పథకం యొక్క విశాల ప్రభావాన్ని స్పష్టం చేస్తున్నాయి. రూ.20 లక్షలకు పెరిగిన రుణ పరిమితి, తరుణ్ ప్లస్ వంటి కొత్త కేటగిరీలతో ఈ పథకం మరింత మందికి చేరువ కానుంది. ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, పైన సూచించిన పరిష్కారాలను అమలు చేస్తే, ముద్ర యోజన దేశంలోని ప్రతి చిన్న వ్యాపారానికి ఆయువుపట్టుగా నిలిచి, బలమైన, సమగ్రమైన భారత ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి కీలక పాత్ర పోషిస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఈ ఆర్థిక విప్లవం విజయవంతం కావడానికి ప్రభుత్వం, బ్యాంకులు, రాష్ట్ర ప్రభుత్వాలు, లబ్ధిదారులందరి సమన్వయ కృషి నిరంతరాయంగా కొనసాగాలి.


**- జనక మోహన రావు దుంగ**

8247045230

# నిజాయితీకి నిలువెత్తు రూపం 'సంజీవయ్య'

దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14, 1921 - మే 8, 1972) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక అమూల్యమైన నక్షత్రం. దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా, నిజాయితీ, నిరాడంబరత్వం, మరియు విలువలకు నిలువెత్తు రూపంగా నిలిచిన ఈ మహానుభావుడు, తన స్వల్పకాల పాలనలోనూ అనేక విప్లవాత్మక సంస్కరణలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు. ఆయన జీవితం ఒక స్ఫూర్తిదాయక గాథ, ఆదర్శనీయమైన ప్రస్థానం.

కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని పెద్దపాడు గ్రామంలో 1921 ఫిబ్రవరి 14న మాల దాసు కుటుంబంలో జన్మించిన సంజీవయ్య, చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయారు. ఆర్థిక ఇబ్బందులతో కూడిన జీవితంలోనూ విద్యపై ఆసక్తి చూపి, స్థానిక మున్సిపల్ స్కూలులో ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. తర్వాత మద్రాసు లా కాలేజీలో చట్ట శాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. విద్యార్థిగా ఉండగానే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు, ఇది ఆయనలో సామాజిక న్యాయం పట్ల బలమైన నిబద్ధతను నాటింది.



సంజీవయ్య రాజకీయ జీవితం సామాజిక సమానత్వం మరియు పేదల ఉద్ధరణ కోసం అంకితమైంది. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గంలో ఆరోగ్య శాఖ మంత్రిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1956 నుండి 1960 వరకు నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో శ్రమ మరియు స్థానిక స్వయంపరిపాలన శాఖ మంత్రిగా పనిచేశారు. 1960 జనవరి 11 నుండి 1962 మార్చి 29 వరకు ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన స్వల్పకాల పాలనలోనూ అనేక సంస్కరణలకు నాంది పలికారు.

సంజీవయ్య ముఖ్యమంత్రిగా నియమితులైనప్పుడు కేవలం 38 సంవత్సరాల వయస్సు, ఇది ఆయన రాజకీయ ప్రతిభకు నిదర్శనం. అయితే, ఆయన అధికారంలోకి శాసనసభలో అధిక సంఖ్యాకుల బలంతో కాకుండా కేంద్ర మధ్యవర్తిగా నియమితులయ్యారు, ఇది ఆయన రాజకీయ జీవితంలో సవాళ్లను తెచ్చిపెట్టింది. కుల, ముఠా రాజకీయాల మధ్య సతమతమైనప్పటికీ, ఆయన తన నిజాయితీ మరియు ప్రజాకల్యాణ దృష్టితో ప్రజల గౌరవాన్ని చూరగొన్నారు.

సంజీవయ్య పాలనలో అనేక విప్లవాత్మక సంస్కరణలు జరిగాయి: భూ సంస్కరణలు: భూమి లేని నిరుపేదలకు 6 లక్షల ఎకరాల బంజరు భూములను పంపిణీ చేశారు, ఇది దళితులు మరియు వెనుకబడిన వర్గాల సామాజిక ఆర్థిక ఉద్ధరణకు దోహదపడింది.అవినీతి నిరోధక శాఖ: ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడానికి అవినీతి నిరోధక శాఖను ఏర్పాటు చేశారు, ఇది ఆయన నిజాయితీకి నిదర్శనం. తెలుగు భాష ప్రోత్సాహం: ప్రభుత్వంలో తెలుగు భాష వాడకాన్ని పెంచి, పరిపాలనను ప్రజలకు సమీపం చేశారు. పారిశ్రామికాభివృద్ధి: రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి, ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేశారు. కాపు కులాలకు రిజర్వేషన్లు కల్పించిన మహోన్నత ముఖ్యమంత్రి.

ఈ సంస్కరణలు సంజీవయ్యను ఒక దూరదృష్టి గల నాయకుడిగా నిలబెట్టాయి. ఆయన పాలనలో పేదలు మరియు అణగారిన వర్గాల సంక్షేమం ఎల్లప్పుడూ ప్రధాన లక్ష్యంగా నిలిచింది.

ముఖ్యమంత్రి పదవి నుండి దిగిపోయిన తర్వాత, సంజీవయ్య కేంద్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. 1962 నుండి 1964 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా రెండుసార్లు సేవలందించారు.

ఇది ఒక దళిత నాయ కుడిగా ఆయన సాధించిన అరుదైన ఘనత. 1964 లో జవహర్లాల్ నెహ్రూ మరియు లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వాల్లో కేంద్ర శ్రమ మరియు ఉద్యోగ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ పదవుల్లోనూ ఆయన కార్మికుల సంక్షేమం మరియు సామాజిక న్యాయం కోసం కృషి చేశారు.

సంజీవయ్య 1954లో సికింద్రాబాద్లో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కృష్ణవేణిని వివాహం చేసుకున్నారు. వీరికి సంతానం లేనప్పటికీ, సుజాత అనే బాలికను దత్తత తీసుకున్నారు. ఆయన వ్యక్తిగత జీవితం కూడా ఆయన నిరాడంబరత్వానికి అద్దం పట్టింది.

ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ సామాన్యుడిగా జీవించారు. ఒకసారి తన తల్లిని సందర్శించడానికి పెద్దపాడు గ్రామానికి వెళ్లినప్పుడు, ఆయన సాదాసీదాగా ప్రభుత్వ వాహనం నుండి దిగి తల్లిని పలకరించిన సంఘటన ఆయన నిరాడంబరత్వానికి నిదర్శనం.

సంజీవయ్య కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, సాహిత్యం మరియు కళల పట్ల ఆసక్తి గల వ్యక్తి. చట్ట శాస్త్రం చదువుతున్న రోజుల్లో రోమన్ న్యాయానికి సంబంధించిన లాటిన్ పదాలను గుర్తుంచుకోవడానికి తెలుగు పాటలుగా మలచిన సంఘటన ఆయన సృజనాత్మకతను తెలియజేస్తుంది. ఆయన 'చంద్రగుప్త' నాటకంలో పాత్ర పోషించడంతో పాటు, 'శివాజీ' అనే నాటకాన్ని రచించి రంగస్థలంపై ప్రదర్శించారు. ఈ కళాత్మక ఆసక్తి ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలిత్వాన్ని వెల్లడిస్తాయి.

దామోదరం సంజీవయ్య జీవితం ఒక సామాజిక పరివర్తనకారుడిగా, నిజాయితీ గల నాయకుడిగా నిలుస్తుంది. ఆయన జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవడం తెలుగు జాతికి గర్వకారణం. ఆయన స్ఫూర్తితో, నిరుపేదల సంక్షేమం మరియు సామాజిక న్యాయం కోసం పోరాడే నాయకులు ఈ రోజునూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారు.దామోదరం సంజీవయ్య ఒక నాయకుడు మాత్రమే కాదు, ఒక సామాజిక ఉద్యమకారుడు, ఆదర్శవంతమైన రాజకీయవేత్త, మరియు నిజాయితీకి నిలువెత్తు రూపం. ఆయన జీవితం యువతరానికి, ముఖ్యంగా అణగారిన వర్గాలకు, కష్టాలను అధిగమించి ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చనే స్ఫూర్తిని అందిస్తుంది. ఆయన ఆశయాలు మరియు సంస్కరణలు ఈ రోజునూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోగతికి దిశానిర్దేశం చేస్తున్నాయి.

**(నేడు దామోదరం సంజీవయ్య వర్ధంతి)**

**- వెంకట్ బల్లికురవ**

96526 80802

# మన చేతి జండా ధర్మచక్రమై ఎగరాలి..

నేనెవర్ని ప్రేమించాలి
నేనెవర్ని ద్వేషించాలి
వసుదైక కుటుంబంలో
ఒంటరిగా నిలిచిన మనిషిని...



నేను లోక కళ్యాణం కోసం తపిస్తే
లోకులు పలుకాకులై అరుస్తుంటే
గీత గీసి అక్కడ ఇక్కడ నిలబడి
మతపు నినాదాలు చేస్తున్నారు..

ఒకటే కర్రకు రెండు రంగుల జెండాలు ఉంటే
అడ్డంగా నిలబడితే సంబరం జరుగుతుంది
నిలువునా ఎగిరేస్తే నిప్పుల కుంపటి
త్రివర్ణం ఏకమైతే సౌభాతృత్వమే జాగృతం
చేస్తుంది..

చంపే వాళ్లలో క్రూరత్వం
రక్షించే వాళ్లలో మానవత్వం
కళ్ళ ముందు కనిపించే నగ్నసత్యం
అర్థం చేసుకుంటే అదే లోక కళ్యాణం కదా..

విడిపోతే కర్రలా విరిగిపోతాం
కలిసిపోతే కొండలా కలబడి గెలుస్తాం
మనసుతో స్పందించి నిర్ణయించి
దేశపు తలను అందముగా అలంకరించు..

రాజకీయాలకు అతీతంగా స్పందించు
మన చేతి జండా ధర్మచక్రమై ఎగరాలి
ప్రతి గుండెలో భరతమాత కనిపించాలి
కాశ్మీర్లో చిరునవ్వులు వికసించాలి...

**- కొప్పుల ప్రసాద్**

9885066235

# యుద్ధం లేని యుగం!

యుద్ధం యుద్ధం యుద్ధం
యుగ యుగాలలో యుద్ధం
జగ జగాన ఓ జగడం
జన జీవన ప్రాణ గండం!

దేవ దానవుల యుద్ధం
దివి నుంచి భువికి దిగివచ్చేనేమో!
ఎవరికి ఉద్ధార్కం యుద్ధం
యుగాంతాల రాద్ధాంతం!

యుద్ధాలు మానని పుడేనా
యుద్ధాలు యుగాల వారసత్వమా?
అవతారాలెన్నో యుద్ధాలు అన్ని
యుద్ధాలు లేని యుగాలుండవా?

యుద్ధాలు లేని పంచమ యుగం
ప్రపంచం ఒక దేశమై వెలగాలి
న భూతో న భవిష్యతి !అన్నట్లు
ఆ యుగం లో పుడితే బాగుండు!

**- పల్లోళ్ళ బక్కారెడ్డి**

9705315250

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**

**- ఎడిటర్**

# సామరస్యమే ఇరాన్ ఆకాంక్ష

ఇరాన్ పశ్చిమ ఆసియాలో ఉన్న దేశం. దీనిని మునుపు పర్షియా అని పిలిచేవారు. ఇరాన్ లో 1979లో రాజరికం రద్దు అయింది. రాజధాని టెహరాన్. కరెన్సీ రియాల్, భాష పర్షియన్, మతం ఇస్లాం. ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. ఇవేకాక వరి, గోధుమ, పండ్లు, పంచదార ముఖ్య పంటలు. ఇరాన్ పెట్రోల్ ఉత్పత్తి చేసే ప్రధాన దేశం. ఇరాన్ లో తివాచీలు ప్రపంచ ప్రసిద్ధి పొందినవి. తివాచీ ల ద్వారా గణనీయ ఆదాయం వస్తోంది. రంగు, రంగు ల తివాచీలు ఇరాన్ లో లభ్యం. ఇటీవల పహాల్గం ఉద్రిక్తతలు పాక్, భారత్ ల మధ్య ఏర్పడిన దరిమిల

ఇరాన్ సయోధ్యకు నడుం బిగించింది. స్వతహగ పాక్ కు మిత్ర దేశామైన భారత్ తో కూడా ఇరాన్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. భారత్ చర్యతో పాక్ ఉక్కిరి, బిక్కిరి అవుతున్న తరుణం లో రెండిటి మధ్య రాజీకి ఇరాన్ సయోధ్య ప్రాధాన్యత సంతరించుకుంది. భారత్ దాడి చేయకుండానే పాక్ ను నిలువరించింది.ఇటలీ లో ఆసియా డెవలప్మెంట్ బ్యాంకు సమావేశం లో ఆ బ్యాంకు చీఫ్ తో భారత ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ భేటీ కావడం, పాక్ నిధులు ఇవ్వకుండ స్తంబింప చేయడంలో భారత్ విజయం సాధించింది. పాక్ కు ఎక్కువ నిధులు ఆసియా డెవలప్మెంట్ బ్యాంకు నుంచి వస్తాయి. భారత్ చర్యతో పాక్ కు నిధులు ఆగిపోయాయి. దీనితో దాదాపు పాక్ కు గడ్డు కాలం దాపురించింది. ఒక్క తూటా పేలకుండానే భారత్, పాక్ ను అడ్డుకుంది. దీనితో పాక్ పరిస్థితి దిగ జారిపోయింది.అందుకేనేమో భారత్ తో సయోధ్యకు ఇరాన్ ను దించిందనే అనుమానాలు రెక్కేత్తిస్తున్నాయి. దానికి తోడు ఇరాన్, పాక్ లో తమకు మిత్రులు ఉన్నారని, వారితో సంభాషించి రెండు దేశాల మధ్య సంయమనం కు కృషి చేస్తామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరా గ్చి చెప్పడం గమనార్హం. పాక్ అధ్యక్ష, ప్రధాని, విదేశాంగ మంత్రులతో భేటీ అయి భారత్ తో సయోధ్యకు తన వంతు కృషి చేస్తానని, ఉగ్ర వాదం ఎన్నటికీ మంచిది కాదని నొక్కి చెప్పారు. పాక్, ఇరాన్ మధ్య సంబంధాలు సమీక్షించుకుంటామని అందుకు ఇస్లామా బాద్ లో చర్చలకు శ్రీ కారం చుడతామని అబ్బాస్ చెప్పారు. రెండు దేశాలు సయోధ్యతోనే అభివృద్ధి సాధ్యమని అందుకు మే నెల 7,8 తేదీలలో భారత్ కు వస్తున్నారు. పాకే, భారత్ తో సయోధ్యకు కృషి చేయమని ఇరాన్ ను పుసి గొల్పిందని ఓ భోగట్టా. కాని భారత్ మాత్రం పాక్ ను తొక్కాలనే ఉద్దేశం తోనే ఉంది. అందుకే పాక్ కు ఎక్కువ నిధులు ఇస్తున్న ( అ. ్ర. ఆ, ఐ. ఽ ఊ ) ఆసియా డెవలప్మెంట్ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ ) నుంచి పాక్ కు నిధులు రావడం దాదాపు మృగ్యం. ఇప్పటికైనా పాక్ దారిలోకి వస్తే సరి, లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు. భారత్ చేసి చూపిస్తుంది. అంతే కాని పాక్ మాదిరి బెదిరింపులు, తాటాకు చప్పట్లకు ఏ మాత్రం కలత చెందదు. పాక్ కు ఇరాన్ మిత్ర దేశం అయినా పహాల్గం దాడి సహించడం లేదు. పాక్ పై చర్యలకు భారత్ సమాయత్తమైన వేళ భారత్ ను మిత్రత్వం తో పాక్ పై దాడి చేయకుండా రాజీ చేయాలనే ఇరాన్ ఆకాంక్ష గా తోస్తోంది. భారత్, పాక్ పై దాడి చేస్తే మాత్రం పాక్ మిగలదు అనే విషయం ఇరాన్ కు తెలుసు. మరి ఇరాన్ దౌత్యం ఏ మేరకు సత్ఫలితాలు ఇస్తుందో చూడాలి.

**- కనుమ ఎల్లారెడ్డి**

93915 23027

# నూతనంగా భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**తుర్కయంజాల్, మే 7(మనం న్యూస్):** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శాంతినికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బుధవారం హాజరై ప్రారంభించారు. అనంతరం శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డేవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,శాంతి నికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ పి. పురుషోత్తం రావు, వైస్ చైర్మన్ జి. నాగేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కోషికె ఐలయ్య, మర్రి మహేందర్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, శేఖర్ గౌడ్, కాకుమాను సునీల్, సామ భీమ్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట్ మాజీ ఉపసర్పంచ్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కో ఆప్షన్ మెంబర్ పల్లె జంగయ్య గౌడ్ మాజీ మంత్రి , మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. **(రంగారెడ్డి, మనం న్యూస్)**

# సెమినార్ ను విజయవంతం చేయండి

- **సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె. రామస్వామి**



**చేవెళ్ల, మే 7 (మనం న్యూస్):** కులం సామాజికం మతం వ్యక్తిగతం మతసామరస్యం పౌరుల బాధ్యత అనే అంశంపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సెమినార్ చేవెళ్ల అంబేద్కర్ భవన్లో నిర్వహిస్తున్నా సెమినార్ ను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె. రామస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బి కె ఎమ్ యు జిల్లా అధ్యక్షులు జే అంజయ్య ఆధ్వర్యంలో సెమినార్ కు సంబంధించిన కరపత్రాన్ని చేవెళ్ల నియోజకవర్గం కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె. రామస్వామి మాట్లాడుతూ... సమాజంలో రోజురోజుకు అసమానతలు పెరిగిపోయి కులపరమైన విభజన తో పాటు మతపరమైన విభజన తీసుకువచ్చి ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే పరిస్థితి నెలకొని ఉందని, దీనికి కారణం పాలక ప్రభుత్వాల రాజకీయాల మనగడం కోసమే అని ఆయన అన్నారు. అందుకోసమే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు ఈ అవగాహన సెమినార్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎం ఖలీల్, సామాజిక ఉద్యమ నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య , బి కేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్యలు హాజరవుతున్నారు. కావున వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, సిపిఐ, ప్రజా సంఘాల కార్యకర్తలతోపాటు ప్రజల లందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, స్వరూప, గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్ గౌడ్, గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య గౌడ్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు సుభాన్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మే 20న సమ్మెను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లు ఆవిష్కరణ




**రంగారెడ్డి,మే 7 (మనం న్యూస్):** సరూర్ నగర్ సర్కిల్ ప్రాంతంలో హుడా కాంప్లెక్స్ ప్రైవేట్ వాచ్మెన్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మే 20 న సమ్మెను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి మల్లె పాక వీరయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాదం చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నది. కార్మిక వర్గం సమర శీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్టులను ముందుకు తెచ్చింది.తమ కార్పొరేట్ అనుకూల విధానాలు అనుగుణంగా కేటాయింపులు చేసింది.

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు వెనుకకు కొట్టేందుకు.భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకున్నందుకే కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ల లు సంఘటిత అసంఘటిత రంగం కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగలందరు ఈ సమ్మెను జయప్రదం చేయాలని మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం నిర్ణయించాయి. ఈ వాల్ పోస్టు ఆవిష్కరణలో సరూర్నగర్ సర్కిల్ కమిటీ సభ్యులు సిహెచ్ వెంకన్న, కార్మికులు బి చక్రు, రాజు ,ఆర్ బాలయ్య, జి శేఖర్ స్వామి పాల్గొన్నారు.


# సాయి నగర్ గుడిసెల్లో పర్యటించిన ఎమ్మెల్యే



**రంగారెడ్డి, మే 7 (మనం న్యూస్) :** నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ గుడిసెల్లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి కొన్ని ఇండ్లు తగలబడడంతో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు.ప్రభుత్వం తరపున రావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించే బాధ్యత తనదేనని చెప్పారు.దానిలో భాగంగా అధికారులచే మాట్లాడిన సుధీర్ రెడ్డి బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని అధికారులకు తెలుపగా వారు తక్షణ సాయం క్రింద 8,000 రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే ఇందిరమ్మ ఇండ్ల కోసం కొందరు దరఖాస్తు చేసుకోవడం జరిగిన నేపథ్యంలో మిగతా వారు కూడా దరఖాస్తు చేసుకోండి అని,వారికి కలెక్టర్ తో మాట్లాడి ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తా అని తెలిపారు.అలాగే మంటల్లో కాలిపోయిన పత్రాల గురించి ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.మళ్ళీ మరో పత్రాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.అలాగే పట్టాలు లేనివారికి కూడా పట్టాలు ఇప్పిస్తామని తెలిపారు.అనంతరం బాధితులకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సుజాత శ్రీధర్ ,డీ.ఈ.నీలిమ,నాగోల్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చిరంజీవి,సీనియర్ నాయకులు చెరుకు ప్రశాంత్ గౌడ్,సతీష్ యాదవ్,చందు,శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రిని కలిసిన బీఆర్ఎస్ నేతలు


**హైదరాబాద్, మే 7(మనంన్యూస్):** మహేశ్వరం శాసన సభ్యులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గత 13 సంవత్సరాలుగా ఓబుళాపురం మైన్స్ కేసులో ఎదుర్కొన్న ఒడిదుడుకులకు స్వస్తి పలుకుతూ నాంపల్లి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కోర్టు సత్యమేవ జయతే నినాదాన్ని బలపరుస్తూ తనను నిర్దోషిగా తేల్చి చెప్పిన దరిమిలా ఈ సందర్భంలో భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపాలిటీ కుటుంబ సభ్యులు బుధవారం ఆమెను వారి ఇంటి వద్ద కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. విచ్చేసిన కార్యకర్తలతో కలసి టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచడంలో భాగస్వామ్యముగా కలిసి కట్టుగా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపారెడ్డి, అందే లక్ష్మణ్ రావు, ఉపేంద్రనాథ్ రెడ్డి, విజయలక్ష్మి, రాజేంద్ర ప్రసాద్, జై రామ్, భానుచందర్, సుమనళిని, రమణ మూర్తి, కందడ ప్రవీణ్ కుమార్, అశోక్, ఎస్.రేఖ, బిందు, మౌనేష్, మహేష్, శేఖర్, గోపి తదితరులు ఆనంద మయమైన సంబురాలు చేసుకున్నారు.



# సిసి, బీటీ రోడ్లు మంజూరు చేయాలని కమిషనర్ కు వినతి

**రంగారెడ్డి, మే 7 (మనం న్యూస్):** ఎల్.బి నగర్ నియోజకవర్గ పరిధిలోని బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్లో పలు కాలనీలలో అంతర్గత సీ.సీ., బి.టీ.రోడ్లు మంజూరు చేయాలి అని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

జీ.హెచ్.ఎం.సీ.కమీషనర్ ఆర్.వి.కర్ణన్ కు వినతి పత్రం అందజేశారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ దేవరాయనగర్ కాలని,బి.ఎన్.రెడ్డి.నగర్ కాలనీ,సెల్ఫ్



ఫైనాన్స్ కాలనీ,సచివాలయ నగర్,హరిహరపురం కాలనీ,వైదేహినగర్ నార్త్ కాలనీ,సాయిరాం నగర్ కాలనీ,విజయపురి ఫేస్ 1 కాలనీ,విజయపురి ఫేస్ 2 కాలనీ,గాయత్రినగర్ బ్యాంకు కాలనీ,టీచర్స్ కాలనీ ఫేస్ 2,వెంకటేశ్వర కాలనీ,గాయత్రినగర్,గాయత్రినగర్ ఫేస్ 4,విజయనగర్ కాలనీ,ఆఫీసర్స్ కాలనీ గాయత్రినగర్ ఫేస్ 2 కాలనీ లలో కాలనీ అంతర్గత సీ.సీ.రోడ్ల నిర్మాణం కొరకు శివసింధు చౌరస్తా నుండి మెడికల్, హెల్త్ కాలనీ వరకు బి.టీ.మెయిన్ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై స్పందించిన కమీషనర్ కర్ణన్ త్వరలోనే నిధులను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి హామీ ఇచ్చారు.

# మాజీమంత్రిని కలిసిన అరవింద్ శర్మ



**రంగారెడ్డి మే 7 (మనం న్యూస్):** మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని ఓబులాపురం మైన్స్ కేసులో సిబిఐ కోర్టు నిర్దోషిగా తీర్పునిచ్చినందుకు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ మీర్ పెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వీట్ బాక్స్ అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా మైసమ్మ ఆలయ మాజీ చైర్మన్ గొడుగు శ్రీనివాస్, రాజు నాయక్, సోహెల్, చండిశ్వర్ , సునీల్ నాయక్, అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదం మానవానికి పెను ప్రమాదం

- **కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్**

**రంగారెడ్డి, మే7 ( మనం న్యూస్):** భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ప్రతి ఒక్క భారతీయుడు గర్విస్తున్నాడని సరూర్నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ అన్నారు. పాకిస్తాన్ చేస్తున్న పిరికి ఉగ్ర దాడులను తీవ్రంగా ఖండిస్తూ బుధవారం సరూర్నగర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద పాకిస్తాన్ జెండాకు చెప్పుల మాల వేసి గుడ్లు , టమాటాలతో కొట్టి, పాకిస్తాన్ జెండాను పాకిస్తాన్ తొక్కుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగ్రవాదులకు, దేశద్రోహులకు మన దేశంలో స్థానం లేదు, ఇకపై వారిని సహించేది లేదని పేర్కొన్నారు. ఉగ్రదాడికి ప్రతి చర్యగా మన భారతదేశ వివిధ దళాల సైన్యం చేసిన ఆపరేషన్ సింధూర్ పై గర్వపడుతూ మనందరి మద్దతు ఆశీర్వాదాలు మన భారత దేశ సైన్యానికి అందించాలని కోరారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో ఉన్న ప్రపంచ మానవాళికి నష్టం కలుగుతుంది అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు ఉగ్రవాదం అంతం కోరుకోవాలన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

**రంగారెడ్డి, మే7 (మనం న్యూస్):** వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు మీర్పేట్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబిత ఇంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం,కుంకుమ అర్చన,గోపూజ అనంతరం హోమాది కార్యక్రమాలు నిర్వహించడం భక్తుల కు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెరటిపల్లి శ్రీనివాస్ గుప్తా, మూర్తి, సురేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతీ ఒక్కరు ఆలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**చేవెళ్ల , మే 7(మనం న్యూస్):** ప్రతీ ఒక్కరు ఆలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేవాలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న దేవాలయ అభివృద్ధికి విరాళంగా మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి కుమారుడు , బిజెపి నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి



రూ. 5లక్షలు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మల్లన్న స్వామి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యుల మీద ఎప్పటికీ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు అంత రెడ్డి, మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 62 ఏళ్ల కిందట అదృశ్యమైన మహిళ క్షేమం

**వాషింగ్టన్,మే 7:** అమెరికాలోని విస్కాన్సిన్లో 62 ఏళ్ల కిందట అదృశ్యమైన మహిళ క్షేమంగా ఉన్నట్లు తేలింది. సెంట్రల్ విస్కాన్సిన్‌లోని ఓ చిన్న పట్టణంలో ఆడ్రీ బ్యాక్బర్గ్.. తన కుటుంబానికి చెందిన శిశు సంరక్షకురాలితో కలిసి పొరపాటున ఆరోజు ఇండియానా పోలిస్ వెళ్లే బస్సులో ఎక్కింది. అప్పటి నుంచి ఆచూకీ దొరకలేదు. బస్‌స్టాప్ వద్ద అప్పట్లో అదృశ్యమైన 20 ఏళ్ల యువతి మరో రాష్ట్రంలో క్షేమంగా ఉందని గతవారం సాక్ కౌంటీ పోలీస్ కమిషనర్ ప్రకటించారు. అప్పట్లో ఆమె.. భర్త వేధింపుల కారణంగా రీడ్స్‌బర్గ్‌ను వీడిందని ఈ కేసును పరిశోధించిన ఇసాక్ హన్సన్ తెలిపారు. గత ఫిబ్రవరిలో ఈ కేసును ఆయన చేపట్టారు. వేరే రాష్ట్ర వ్యక్తుల అరెస్టు రికార్డులను పరిశీలించగా బ్యాక్బర్గ్ లక్షణాలతో సరిపోలాయి. దీంతో హన్సన్ బృందం ఆమె కుటుంబ సభ్యులను సంప్రదించింది. ఆ ప్రాంతంలో ఎవరైనా బంధువులు ఉన్నారా అని ఆరా తీసింది. మరోవైపు యాన్సెస్ట్రీ డాట్ కామ్‌లోని బ్యాక్బర్గ్ సోదరి ఖాతా ద్వారా కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. ఆ ప్రాంతంలోని జనాభా రికార్డులను, మరణించిన వారి జాబితాను, వివాహ లైసెన్సులను పరిశీలించారు. వారికి రెండు నెలల్లో బ్యాక్బర్గ్కు సరిపోలే వివరాలతో ఒక మహిళ ఉన్నట్లు తెలిసింది. పుట్టిన తేదీ, సోషల్ సెక్యూరిటీ నంబరు వంటివి సరిపోలాయి. దీంతో హన్సన్ బృందం స్థానిక అధికారిని అక్కడికి పంపింది. ఆయన ఇంటికి వెళ్లి కలవాలని అడగ్గా తొలుత బ్యాక్బర్గ్ తలుపు తెరవలేదు. 10 నిమిషాల తర్వాత స్పందించారు. అక్కడి నుంచే ఆమెతో ఫోన్లో హన్సన్‌తో మాట్లాడించారు. 62 ఏళ్ల కిందట ఊరు వదిలి వెళ్లిన బ్యాక్బర్గా నిర్ధారణ అయింది.

# పర్మిషన్ నిల్... ప్రచారం ఫుల్...

- జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రచారాలు కొనసాగిస్తున్న అభి ఇంటర్నేషనల్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం
- అభి ఇంటర్నేషనల్ స్కూల్ మీద అనుమాతి లేకున్నా అనుమతులు వచ్చాయంటూ అడ్మిషన్లు, జోరుగా ప్రచారాలు
- అసలు ఇది శ్రీ వెంకటసాయి విద్యానికేతన్ స్కూళ్ల అభి ఇంటర్నేషనల్ స్కూళ్ల అంటూ అయోమయంలో విద్యార్థులు వారి తల్లీ తండ్రులు
- నసరుల్లాబాద్ మండల విద్యాధికారికి వినతి పత్రం అందచేస్తున్న(బీసీ.వి ఎస్) (ఏ.ఐ.ఎస్.బి) విద్యార్థి సంఘాల నాయకులు

**కామారెడ్డి, మే 7 ( మనం ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని నసరుల్లాబాద్ మండలం ఎక్స్ రోడ్ లో ఉన్న శ్రీ వెంకటసాయి విద్యానికేతన్ ప్రైవెట్ స్కూల్ ప్రభుత్వ అనుమతితో ఉన్నపటికి ఇప్పుడు అభి ఇంటర్నేషనల్ ప్రైవెట్ స్కూల్ అనుమతి వచ్చింది అంటూ అడ్మిషన్లు, ప్రచారాలు కొనసాగిస్తూనరాని బీసీ.విఎస్) బీసీ విద్యార్థి సంఘాం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు (ఏ.ఐ.ఎస్.బి)) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు భైరపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ., నసరుల్లాబాద్ మండలం కేంద్రంలో గల ఎక్స్ రోడ్ లో ఉన్న అభి ఇంటర్నేషనల్ స్కూల్ జిల్లా మండల విద్యాశాఖ అధికారులు నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండానే అభిఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో అడ్మిషన్లు ప్రారంబిస్తూ, ప్రచారాలు కొనసాగిస్తూ కరపత్రాలతో, హోల్డింగ్ లతో, ఫ్లెక్సీలతో విద్యార్థుల తల్లిదండ్రులను మబ్బుపెడుతూ మోసం చేస్తున్నారని వారు అన్నారు. ఈవిషయంపై నసరుల్లాబాద్ మండల విద్యాశాఖ అధికారికి వివరణ కోరగా మండల కేంద్రంలోని అభి ఇంటర్నేషనల్ ఇ ప్రైవెట్ స్కూల్ కి ఎలాంటి పర్మిషన్ లేదని, మా విద్యాశాఖ కార్యాలయం నుండి ఆ స్కూల్ కి ఎటువంటి ధ్రువీకరణ ఇవ్వలేదని ఆయన చెప్పడం జరిగిందని వారు అన్నారు. అలాగే కామారెడ్డి జిల్లాలో కొన్ని ప్రైవెట్ స్కూల్ యాజమాన్యలు ఈ విద్యా సంవత్సరం పూర్తి కాకముందే అడ్మిషన్లు ప్రారంభం ఆయాయాని మరియు మరికొన్ని ప్రైవెట్ పాఠశాలలు ఇప్పటికేప్రచారాలు మొదలుపెట్టాయని వాటిపై కూడా తక్షణమే జిల్లా విద్యాధికారులు, జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో మా (బీసీ.వి ఎస్ ) (ఏ.ఐ.ఎస్.బి)) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉదృక్తం చేస్తామని వారు తెలిపారు.

## రాళ్ళ వానకి నష్టపోయిన పంటకి నష్ట పరిహారం చెల్లించాలి

- అధికారులు పంట నష్టం పై నివేదిక ఇవ్వాలి
- కళ్ళములో తడిసిన సంచులను రైస్ మిల్లర్లు దించుకోవాలి
- త్వరగా కాంట పూర్తి చేయాలి
- తూకం వేసిన వడ్లు సాధ్యమైనంత తొందర రైస్ మిల్లులకు తరలించాలి
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి, మే 7 ( మనంప్రతినిధి):** మంగళవారం రాత్రి అకాల వడగళ్ల వాన కారణంగా నష్టపోయిన పంటను, కళ్ళేలల్లో తడిసిన వడ్లను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి బుధువారం అడ్లూర్, చిన్న మల్లారెడ్డి, తలమడ్ల గ్రామాల్లో వడ్ల కళ్ళల వద్దకి వెళ్లి పరిశీలించి,



రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ., మంగళవారం రాత్రి కురిసిన వడగళ్ల వాన వల్ల ఇంకా కోత కానీ వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయాయని, నష్టపోయిన పంటకి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలనీ డిమాండ్ చేశారు. అధికారులు పంట నష్టం పై నివేదిక ఇవ్వాలనీ కోరారు. కళ్ళములో తడిసిన సంచులను రైస్ మిల్లర్లు దించుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. అధికారులు సాధ్యమైనంత త్వరగా కాంట పూర్తి చేయాలనీ అన్నారు. తూకం వేసిన వడ్లు సాధ్యమైనంత తొందర రైస్ మిల్లులకు తరలించాలనీ అన్నారు.

## జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న వారిని సర్వే చేసి అరెస్ట్ చేయాలనీ కలెక్టరేట్‌లో వినతి

**కామారెడ్డి టౌన్, మే 07 ( మనం న్యూస్):** బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిర్వహించి అరెస్ట్ చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ., ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి



అనంతరం జరిగిన పరిణామాల్లో భాగంగా పాకిస్థాన్ వారిని దేశం నుండి వెళ్ళిపోవాలని కేంద్ర ఆదేశించడం జరిగిందని, ఈ ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని, అదే విధంగా జిల్లాలో అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశ్ వారిని, రోహింగ్యాలను గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిరవించి అరెస్ట్ చేయాలని బీజేపీ కామారెడ్డి జిల్లా శాఖ తరుపున కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు నేహాల్, నాయకులు నరేందర్, వెంకట, సురేష్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల విద్యార్థులను సన్మానించిన కలెక్టర్

**కామారెడ్డి, మే 7 ( మనంప్రతినిధి):** విద్యార్థులు ఇష్టంతో చదివి ఉత్తమ జీవితానికి బాట వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లాలో మైనారిటీ గురుకుల విద్యార్థులు ఇటీవల ప్రకటించిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులను సాధించిన విద్యార్థులను బుధవారం తన ఛాంబర్ లో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., విద్యార్థులు సాధించిన ఉత్తమ విజయాలతో స్ఫూర్తి పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయాలకు కారకులైన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, ఆర్.ఎల్.సి., ప్రిన్సిపాల్, అధ్యాపక, ఉపాధ్యాయ



బృందాన్ని అభినందించారు. జిల్లా మంచి పేరు తీసుకోవచ్చినందుకు వారి సేవలను కొనియాడారు. కామారెడ్డి మైనారిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు రెండవ సంవత్సరం బిపిసి లో జబ్రాన్ అలీ 991/1000 మార్కులతో రాష్ట్ర స్థాయి 7 వ ర్యాంక్, ఆఫ్రోజ్ 987/1000 మార్కులతో 11 వ ర్యాంక్ సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో బీపీసీ బాన్సువాడ జూనియర్ కళాశాల విద్యార్థులు తవూర 435/440 మార్కులతో రాష్ట్ర 4వ ర్యాంక్, అఫ్తాబ్ 432/440 మార్కులతో రాష్ట్ర స్థాయి 7 వ ర్యాంక్ , ఎంపీసీ లో సాత్విక, రాంచరణ్ 461/470 మార్కులతో రాష్ట్ర 7వ ర్యాంక్ సాధించారని వివరించారు. పదవ తరగతి విద్యార్థులు నిక్షయ్ 581/600, రాహుల్ 575/600 మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, ఆర్.ఎల్.సి. కిరణ్ గౌడ్, ప్రిన్సిపల్స్ ఇంతియాజ్ అలీ, వెంకటరాములు, ధనలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## భూ సర్వే చేసి పూర్తి వివరాలను పక్కాగా సేకరించి పరిశీలించాలి

- కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వి. విక్టర్

**కామారెడ్డి, మే 07 ( మనంప్రతినిధి) :** భూ భారతి చట్టం ప్రకారం భూ సర్వే చేసి పూర్తి వివరాలను పక్కాగా సేకరించి పరిశీలించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వి. విక్టర్ అన్నారు. బుధవారం లింగంపేట్ మండలం నల్లమడుగు, పోతాయిపల్లి గ్రామాలలో భూ భారతి సర్వే టీమ్ లు క్షేత్ర పర్యటన చేసి సర్వే భూ వివరాలు, పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న వాటి వివరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.



ఏళ్ల తరబడి సాగుచేస్తున్న భూ వివరాలను సంబంధిత రెవిన్యూ సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. చట్టం ప్రకారం భూముల వివరాలు సేకరించాలని, సేకరించిన వివరాలను డెస్క్ వర్క్ చేయాలనీ సూచించారు. ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అనంతరం లింగంపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను అదనపు కలెక్టర్ సందర్శించి, కొనుగోళ్ల వివరాలు, రైతుల వివరాలు, కేంద్రాల్లో వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం ను త్వరగా తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని కేంద్రం నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పౌరసరఫరాల అధికారులు, కేంద్రం నిర్వాహకులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

**జాతీయం- అంతర్జాతీయం**

## ఉగ్రవాదాన్ని సహించేదే లేదు..అందుకే ‘ఆపరేషన్ సిందూర్’: అమిత్ షా

**ఢిల్లీ, మే 7:** ఉగ్రవాదాన్ని సహించేదే లేదన్నది మోడీ ప్రభుత్వ విధానమని, ‘ఆపరేషన్ సిందూర్ ’ దీనికి నిదర్శనమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. భారత సరిహద్దులను, సైన్యాన్ని, పౌరులను సవాలు చేసే వారికి ఈ సైనిక చర్యే తగిన




సమాధానమని చెప్పారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదం అణచివేత విషయంలో ప్రపంచానికి బలమైన సందేశాన్ని చేరవేశామన్నారు. ‘ఆపరేషన్ సిందూర్’ నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో అమిత్ షా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.

‘ఆపరేషన్ సిందూర్’ విజయవంతంపై ప్రధాని మోడీని, త్రివిధ దళాలను సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రులు అభినందించారని కేంద్ర హోంశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. సమావేశంలో భాగంగా దేశ అంతర్గత భద్రత పరిస్థితులనూ కేంద్ర మంత్రి అమిత్ షా సమీక్షించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భద్రతాసిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, పకడ్బందీ నిఘా ఉంచాలని ఆదేశించినట్లు తెలిపాయి. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్ సీఎంలు, జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ల లెఫ్టినెంట్ గవర్నర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఒమర్ అబ్దుల్లా అత్యవసర సమావేశం..

ఉగ్ర సంస్థలపై భారత సైన్యం ఆపరేషన్ అనంతరం నియంత్రణ రేఖ వెంట పాకిస్థాన్ రేంజర్లు భీకర కాల్పులకు తెగబడ్డారు. సామాన్య పౌరులనే లక్ష్యంగా చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పౌరుల రక్షణ, మౌలిక సదుపాయాల పెంపు, ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే సమన్వయంతో ప్రతిస్పందించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.

## సైనిక బలగాలకు కాంగ్రెస్ పూర్తి మద్దతు: మల్లికార్జున ఖర్గే

**ఢిల్లీ,మే 7:** పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర శిబిరాలపై భారత్ సైన్యం చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ను కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయంలో తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. భారత్ చేపట్టిన దాడుల



నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ బుధవారం అత్యవసరంగా సమావేశం అయ్యింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు.

అనంతరం పార్టీ నేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ విలేకరులతో మాట్లాడారు. ఉగ్రవాద స్థావరాలపై ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో సాహసోపేత నిర్ణయం తీసుకున్న భారత సాయుధ దళాలను చూసి తాము గర్విస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడడానికి అన్ని స్థాయిల్లో ఐక్యంగా ఉండాలన్నారు. దేశ రక్షణ, ఐక్యత, స్వేచ్ఛను కాపాడటానికి తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు. సాయుధ దళాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు.

రేపు అఖిలపక్ష సమావేశం

ఉగ్ర స్థావరాలపై దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గురువారం ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంట్ లైబ్రరీ బిల్డింగ్‌లో ఈ సమావేశం జరగనుంది. పహల్గాం దాడి అనంతరం ఏప్రిల్ 24న కూడా కేంద్రం అఖిలపక్ష భేటీ నిర్వహించింది.

## పహల్గాం దాడి సమాచారం ఇవ్వండి

- స్థానికులకు ఎన్ఐఏ విజ్ఞప్తి

**ఢిల్లీ,మే 7:** పహల్గాం దాడి నేపథ్యంలో దేశంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. భారత్-పాక్ సరిహద్దు ప్రాంతాల్లో నిబంధనలను ఉల్లంఘించి పాకిస్థాన్ సైన్యం కాల్పులు కొనసాగిస్తోంది. కాగా ఉగ్రదాడి కేసుపై ఇప్పటికే జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)విచారణ చేపట్టింది. పహల్గాం దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు తమకు పంపాలని ఎన్ఐఏ స్థానికులను కోరింది. ఈ ఘటనపై సమాచారం ఉంటే 9654958816 లేదా 01124368800 నంబర్లకు పంపాలని పర్యాటకులు, స్థానికులకు దర్యాప్తు సంస్థ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది.

‘‘ఉగ్రదాడికి సంబంధించి ఇప్పటికే అధిక సంఖ్యలో ఫొటోలు, వీడియోలు సేకరించి వాటిని నిశితంగా పరిశీలిస్తున్నాం. పర్యాటకులు, స్థానికులకు దాడికి సంబంధించి ఏమైనా వివరాలు, సమాచారం తెలిసినా, ఇతరుల నుంచి విన్నా సంస్థ అధికారులను సంప్రదించాలి. ఆ సమాచారం మా దర్యాప్తునకు సహకరిస్తుంది. ఇప్పటి వరకు సేకరించిన సమాచారంతో ప్రణాళికలు రచిస్తున్నాం. ఇంకా ఆధారాలు సేకరిస్తున్నాం.’’ అని ఎన్ఐఏ ప్రకటించింది.

ఎన్ఐఏ ఈ కేసుపై ప్రత్యేక దృష్టి సారించింది.. దాడి చేసిన వ్యక్తులకు సంబంధించి ఏమైనా ఆధారాలు ఉన్నాయనే కోణంలో ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు సంస్థ అధికారి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఎన్ఐఏ తన ప్రాథమిక నివేదికను త్వరలోనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించనుందని అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే.. పహల్గాం దాడికి సంబంధించి ఇప్పటికే సోషల్ మీడియాలో చాలా ఫొటోలు, వీడియోలను గుర్తించారు. దాడి ఘటనపై దర్యాప్తు సంస్థ కొందరు సాక్షులను విచారిస్తోంది.

## ‘ఆపరేషన్ సిందూర్’.. సరైన పేరు: హిమాన్షీ నర్వాల్

**ఢిల్లీ, మే 7:** ‘ఆపరేషన్ సిందూర్’ సరైన పేరు అని.. దానిని బాగా అర్థం చేసుకోగలనని పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన నేవీ ఆఫీసర్ వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ పేర్కొంది. పాక్ ఉగ్రమూకపై భారత ప్రభుత్వం చేపట్టిన మిలిటరీ యాక్షన్‌కు ‘ఆపరేషన్ సిందూర్’ సరైన పేరని.. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ అభిప్రాయపడ్డారు. ఆమె ఓ ఆంగ్ల



మీడియా సంస్థతో మాట్లాడుతూ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొందని.. భవిష్యత్తులోనూ కొనసాగించి ఉగ్రవాదాన్ని అంతం చేయాలని కోరారు. ‘ఉగ్రవాదాన్ని అంతం చేసి దేశానికి శాంతి తీసుకురావాలన్న లక్ష్యంతోనే నా భర్త రక్షణ దళాల్లో చేరారు. ఇప్పుడు ఆయన లేకపోయినా.. ఆ స్ఫూర్తి మాత్రం ఉంది. అమాయకుల ప్రాణాలు తీసి.. వారి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసిన వారికి పడినశిక్ష చూసి ఆయన ఆత్మ శాంతించి ఉంటుంది. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలి. నాలాంటి పరిస్థితి మరే కుటుంబానికి రాకూడదు. ఆపరేషన్ సిందూర్ పేరు సరిగ్గా సరిపోయింది. నాకు ఇటీవలే పెళ్లైంది. నా జీవితాన్నివారు లాగేసుకొన్నారు. ఒక్క క్షణంలో నా జీవితం తల్లకిందులైంది. నాతోపాటు చాలా మంది జీవితాలు దెబ్బతిన్నాయి. పురుషులు కూడా తండ్రిని, సోదరుడిని కోల్పోయారు. నిజంగా చెప్పాలంటే.. నేను ఎంత బాధను అనుభవిస్తున్నానో చెప్పలేను. కానీ, ఈ చర్యతో కొంత ఊరట వచ్చింది. ఉగ్రవాదం అంతానికి ఇదే ఆరంభం. పహల్గాం ఉగ్రదాడిలో మృతులకు అమరవీరుల హోదా ఇవ్వాలి’’ అని ఆమె పేర్కొన్నారు.

**‘ఇప్పుడు మోదీజీ సమాధానం చెప్పారు’..!**

ఈ ఆపరేషన్‌పై హిమాన్షీ తండ్రి సునీల్ స్వామి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ‘‘ఉగ్రవాదులు బాధితులను వెళ్లి మోదీకి చెప్పమన్నారు. ఇప్పుడు మోదీజీ చెప్పారు. ప్రభుత్వం ఉగ్రవాదులకు తగిన జవాబు ఇస్తుందని నేను నా కుమార్తెకు చెప్పాను. పాకిస్థాన్‌పై దాడులను తాము స్వాగతిస్తున్నాము’’ అని పేర్కొన్నారు.

## రఫేల్ జ్వె పాక్ ప్రచారం.. ‘ఫ్యాక్ట్‌చెక్’తో బుద్ధిచెప్పిన భారత్

**ఢిల్లీ. మే 7:** ఆపరేషన్ సిందూర్‌పై సోషల్ మీడియాలో పాక్ చేస్తున్న ప్రచారానికి భారత్ గట్టిగా బుద్ధిచెప్పింది.పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడికి భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ ఊహించని దెబ్బకు హడలిపోయిన పాకిస్థాన్.. వెంటనే నకిలీ ప్రచార యుద్ధానికి తెరలేపింది.‘ఆపరేషన్ సిందూర్’కు ప్రతిచర్యగా భారత్‌లోని 15 ప్రాంతాల్లో దాడులు చేశామని, రఫేల్ యుద్ధ విమానాన్ని కూల్చేశామంటూ అవాస్తవ ప్రచారం చేపట్టింది. అంతటితో ఆగకుండా కూల్చిన యుద్ధవిమానం ఇదేనంటూ సోషల్ మీడియాలో ఫొటోలు షేర్ చేసింది. దీంతో భారత్ వాటిని ‘ఫ్యాక్ట్‌చెక్’ చేసి దాయాదికి గట్టి కౌంటర్ ఇచ్చింది. ‘అలర్ట్.. పాకిస్థానీ అనుకూల సోషల్ మీడియా ఖాతాల్లో పాత ఫొటోలను విచ్చలవిడిగా షేర్ చేస్తున్నారు. వారు పోస్ట్ చేస్తున్న ఫొటోలు తాజా ఘటనకు సంబంధించినవి కావు. 2021లో పంజాబ్‌లోని మోగా జిల్లాలో ఐఏఎఫ్ మిగ్-21 ఫైటర్ జెట్ ప్రమాదవశాత్తూ కూలిపోయింది. ఆ దృశ్యాలను ఇప్పుడు రఫేల్ యుద్ధ విమానం కూల్చామంటూ పోస్ట్ చేస్తున్నారు. ఇవన్నీ నమ్మొద్దు’’ అని పీఐబీ ‘ఫ్యాక్ట్‌చెక్’పోస్ట్ చేసింది. బుధవారం ఉదయం నుంచీ పాక్ ఫేక్ న్యూస్ ప్రచార పర్వం కొనసాగుతూనే ఉంది. ‘ఆపరేషన్ సిందూర్’ తర్వాత భారత సైన్యానికి చెందిన రెండు స్థావరాలను తాము ధ్వంసం చేశామని పాక్ ఆర్మీ చెప్పినట్లుగా అక్కడి సోషల్ మీడియాలో తెగ ప్రచారం అవుతోంది. ఆ వీడియోలను ఫ్యాక్ట్ చెక్ చేయగా.. అవి పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుమ్‌ఖ్వాలో 2024లో జరిగిన ఘర్షణలకు సంబంధించినవిగా తేలింది.

## ‘మిలిటరీ రైళ్ల’పై పాకిస్థాన్ నిఘా

- రైల్వేశాఖ అలర్ట్

**ఢిల్లీ, మే 7:** భారత ‘సైనిక రైళ్ల’ కదలికల గురించి తెలుసుకునేందుకు పాకిస్థాన్ నిఘా సంస్థలు ప్రయత్నించవచ్చన్న సమాచారంతో రైల్వేశాఖ అప్రమత్తమైంది. పహల్గాం ఉగ్రదాడి తదనంతర పరిణామాలతో భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో భారత ‘సైనిక రైళ్ల’ కదలికల గురించి తెలుసుకునేందుకు పాకిస్థాన్ నిఘా సంస్థలు ప్రయత్నించవచ్చన్న సమాచారంతో రైల్వేశాఖ అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో రహస్య సమాచారాన్ని అనధికార వ్యక్తులతో పంచుకోవద్దని ఉద్యోగులను హెచ్చరించింది. ఇందుకు సంబంధించి మే 6న ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసిన రైల్వే శాఖ.. అటువంటి సమాచారం బహిర్గతం చేయడం జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని తెలిపింది. ‘సైనిక ప్రత్యేక రైళ్ల కదలికలకు సంబంధించి కీలక సమాచారాన్ని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ సంస్థలు రాబట్టే అవకాశం ఉంది. రైల్వేలో మిలటరీ విభాగానికి తప్ప.. ఎటువంటి అనధికార వ్యక్తులకు ఆ సమాచారం ఇచ్చినా భద్రతా ఉల్లంఘనగా పరిగణిస్తాం. దానివల్ల దేశ భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. సైనిక రైళ్ల కదలికల సమాచారానికి ఉన్న ప్రాధాన్యం, తీవ్రత దృష్ట్యా దీనిపై రైల్వే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి’’ అని అన్ని రైల్వే జోన్ల ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్ మేనేజర్లకు రైల్వే బోర్డు సందేశం పంపించింది. మిల్ రైల్ అనేది భారతీయ రైల్వేలో ప్రత్యేక విభాగం. సైనిక వ్యూహాత్మక ప్రణాళికల్లో కీలక పాత్ర పోషిస్తుంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, యుద్ధం వంటి పరిస్థితుల్లో జవాన్‌లతోపాటు ట్యాంకులు, పరికరాలు, ఇతర వస్తువుల రవాణా వీటి ద్వారానే కొనసాగుతుంది. ఇందుకు అవసరమైన సంప్రదింపులు రైల్వేబోర్డు ద్వారా కాకుండా ఈ సైనిక విభాగం ద్వారానే జరుగుతాయి. ఢిల్లీలోని సేనా భవన్‌లో దీని కార్యాలయం ఉంటుంది.

# కౌతాళంలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



కౌతాళం, మే 7 మనం న్యూస్ః కౌతాళంలోని శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం నాడు కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవం సందర్భంగా వాసవి మాత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నేపథ్యంలో కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని శోభాయామనంగా అలంకరించారు. మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు రాఘువేంద్ర శెట్టి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఉదయం సుప్రభాత సేవతో అమ్మవారికి మేలుకొలుపు పాడారు. అనంతరం వాసవి మాత మూలవిరాట్ను పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వాసవి జయంతి శ్రీ కనకా పరమేశ్వరి జన్మించిన రోజు శ్రీ కనకా పరమేశ్వరి (వాసవి) దుర్గాదేవి యొక్క ఒక రూపం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక మరియు దక్షిణ భారతదేశంలో ఇతర ప్రాంతాలలో వైశ్యకుల ఇలవేల్పుగా ప్రసిద్ధి చెందింది. కౌతాళం పురవీధులలో పల్లకి కార్యక్రమం ఉత్సవం మహిళలు పిల్లలు ఆర్యవైశ్య బంధుమిత్రులు తో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. తదనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తదనంతరం ఆలయ సంఘ అధ్యక్షుడు రాఘవేంద్ర శెట్టి మాట్లాడుతూ కలిసికట్టుగా ఉంటే ఎంతటి వారినైనా జయించవచ్చని అన్నారు. ఒక ఆర్యవైశ్యుడు అంటే ఇచ్చేవాడే కానీ తీసుకునేవాడు కాదని మండలంలోని ఆర్యవైశ్య బంధుమిత్రులందరూ కలిసి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపురం వీరయ్య శెట్టి, పాండురంగయ్య శెట్టి, ఆదెన్నశెట్టి, విజయ్ కుమార్ శెట్టి, కృష్ణమూర్తి శెట్టి, ప్రాణేశ శెట్టి, బీమయ్య శెట్టి, వెంకటేష్ శెట్టి, రమేష్ శెట్టి, వెంకటేష్ శెట్టి, శ్రీనివాసులు శెట్టి, ఆదిశేష శెట్టి, సత్యనారాయణ శెట్టి, శ్రీనివాసులు శెట్టి, గోపాల్ శెట్టి, ఆదన్న శెట్టి, వెంకటేష్ శెట్టి, ఈశ్వర శెట్టి, మంజునాథ్ రాజశేఖర్ వీరేశెట్టి మంజునాథ్ అల్లయ్య ఆర్యవైశ్య బంధుమిత్రులు పాల్గొన్నారు.

# జీవనోపాదుల సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఏపీఎం అంబమ్మ



జూపాడు బంగ్లా, మే 7 (మనం న్యూస్)ః జూపాడు బంగ్లా మండలంలోని తర్తూరు, మండ్లెం, తంగడంచ గ్రామాలను ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ గా ఎంపిక అయ్యాయి ఆ క్లస్టర్ లో మహిళా రైతులకు సిబ్బంది అందుబాటులో ఉండాలి అనే ఉద్దేశ్యం తో జీవనోపాదుల సేవా కేంద్రాన్ని ( ఆఫీస్) ను ఏపిఎం అంబమ్మ ద్వారా ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు మూడు గ్రామాల్లో ప్రతి గ్రామం నుండి 100 మంది మహిళా రైతులను ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ ల్లో చిన్న సన్నకారు రైతులను ఎంపిక చేసుకోనీ వారిని మహిళా రైతు సంఘాలలో చేర్చాలన్నారు. ఈ జీవనొపదుల సేవా కేంద్రం నందు ఎఫ్ పి జి లీడర్ల ట్రైనింగ్ బి ఓ డి పని తీరు,ప్రకృతి వ్యవసాయం,చిరు ధాన్యాల సాగు,పశు సంపద/ వ్యవసాయంపై మెలకువలు, మార్కెటింగ్ పై అవగాహన మొదలైన అంశాలను ఈసేవా కేంద్రం నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ సమావేశం నందు ఎఫ్ పి ఓ సి సి, కరెన్న, గాంధీ, జయలక్ష్మి,దస్సింగ్ నాయక్, నాగేశ్వరావు, దేపాల్ బాలస్వామి, అకౌంటెంట్ ఖైరుణ్, ఫార్మమిత్ర భాస్కర్ సి అర్ పి లు, ఐ సి అర్ పి లు, సమాఖ్య అధ్యక్షులు లావణ్య, ఎఫ్ పి ఓ అధ్యక్షులు జంబులమ్మ, ఐ ఎఫ్ సి అధ్యక్షులు శాంతిరత్నమ్మ బి ఓ డి. లు లక్షమయ్య, ప్రసాద్, తిరుపాలు,మహిళా రైతులు పాల్గొన్నారు.

## మాక్ డ్రిల్ పై అవగాహన కార్యక్రమం



తుగ్గలి, మే 7(మనం న్యూస్ ) తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.యుద్ధ సమయంలో, అత్యవసర సమయంలో ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పించారు.అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి,డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విశ్వమోహన్,జొన్నగిరి సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున,పత్తికొండ ఫైర్ ఆఫీసర్,డిటి వెంకటరాముడు,గ్రామ సర్పంచ్ ఓబులేసు, వీఆర్వో కాశీ రంగస్వామి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మూతపడ్డ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించారు

- వైసిపినాయకులు మురళి




బేతంచేర్ల, మే7(మనం న్యూస్)ః పట్టణంలో వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు మురళి మాట్లాడుతూ మ్రి రమణ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ లో అవకతవకలు చేశారని చెప్పడం కాదు 2018 లో పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడి ఫ్యాక్టరీ వరకు ఒక సంవత్సరం జీతాలు ఐదు సంవత్సరాల పిఎఫ్ బకాయిలు చెల్లించడానికి ఫ్యాక్టరీ యాజమాన్యం ఫ్యాక్టరీ లో ఉన్న మిషనరీలు అమ్మి కార్మికుల బకాయిలు ఇవ్వాలని చెప్పారు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడింది 2014 నుండి 19 వరకు తెలుగుదేశం నాయకులు చేసింది సిమెంట్ నగర్ ప్రజలు చూశారు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో మాట్లాడి మూతపడ్డ ఫ్యాక్టరీని సిమెంట్ నగర్ లో ఉన్న 500 కుటుంబాలను రోడ్డున పడకుండా ప్రజలకు కార్మికుల కోసం రాష్ట్ర నాయకులతో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో మాట్లాడి ఫ్యాక్టరీని పునః ప్రారంభించారు మ్రి రమణ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నారు కదా కార్మికుల కు రావాల్సిన జీతాల కోసం ధర్నా చేయండి అన్నారు ఈ సమావేశంలో పట్టణ వైసిపి కన్వీనర్ పిట్టల జాకీర్ తిరుమలేష్ రెడ్డి జాకోబ్ గూని నాగరాజు ఫ్యాక్టరీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి మరణించిన హరిజన మహేంద్ర,సునీల్ కి నివాళులు



కౌతాళం, మే 07 మనం న్యూస్ఃఉరుకుంద గ్రామంలో ఫంక్షన్ హాల్ నందు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి యువకులు అక్కడిక్కడే మరణించారు.ఈరోజు ఉదయం గ్రామానికి వెళ్ళి వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పిస్తూ, కుటుంబాలను పరామర్శించారు.మృతి పట్ల శాంతిని కాంక్షిస్తూ, కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కష్టసమయంలో వారి కుటుంబాలకు తెదేపా కుటుంబ సభ్యులు తోడుగా నిలవాలని కోరుతూ, ఖచ్చితంగా కుటుంబాలకు న్యాయం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమములో నరసన్న, పోతులయ్య,నరసప్ప,అయ్యప్ప,ఈరన్న, మహాదేవ, ప్రకాష్, అబ్రహ్మం,మాలపల్లి లక్ష్మన్న, చిరంజీవి,నాగరాజు, భీమా మొదలగు తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.

# మంత్రాలయంలో మాక్ డ్రిల్ కార్యక్రమం



మంత్రాలయం , మే 7,మనం న్యూస్) : మండల కేంద్రమైన మంత్రాలయంలో మంత్రాలయం తహశీల్దార్ రవి , సిఐ ,రామానుజులు , కోసిగి సిఐ మంజునాథ్ , ఎమ్మిగనూరు అగ్నిమాపక అధికారి రామాంజినేయులు , నేతృత్వంలో మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా , తహశీల్దార్ కార్యాలయం నుంచి రాఘువేంద్రస్వామి కూడలి మీదుగా మఠం ముఖద్వారం వరకు పోలీసు , అంబులెన్స్ , అగ్నిమాపక , ప్రవేయిట్ వాహనాలు సైరన్ తో మాక్ డ్రిల్ కార్యక్రమం పై ప్రజలు అవగాహన కల్పించారు. అనంతరం మఠం ముఖద్వారం ముందు అధికారులు మాట్లాడుతూ భారత్- పాక్ యుద్ధం మధ్య ఉధృతి పరిస్థితుల నేపద్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మాక్ డ్రిల్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ వాహనాలు సైరన్ మోగిన వెంటనే ప్రజలు ఇళ్ళలో ఉంటే ఇంటికే పరిమితం కావాలన్నారు. బయట ఉన్న వారు , వాహనదారులు ,సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళాలన్నారు. మాక్ డ్రిల్ పై సోషల్ మీడియాలో కొంతమంది అనవసరంగా అసభ్యకరంగా పోస్టులు పెట్టి భయభ్రాంతులకు గురి చేసే అవకాశం ఉందని వాటికి భయపడడకుండా మాకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఎస్ఐ శివాంజుల్ , మాధవరం ఎస్ఐ విజయకుమార్ , రెవెన్యూ అధికారులు ఆదాం , నాగేష్ , భీమయ్య , హెడ్ కానిస్టేబుల్ లక్ష్మినారాయణ , కానిస్టేబుల్ రామాంజీ , లక్ష్మన్న , రెవెన్యూ , పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

# రాంపల్లి గ్రామస్తులు బీజేపీలో చేరిక...

- 'కార్యకర్తల కుటుంబ సంక్షేమమే పార్టీ ధ్యేయం...
- కార్యకర్త కుటుంబాలకు అండగా ఉంటాం...
- ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి....




తుగ్గలి, మే 7(మనం న్యూస్ ): తుగ్గలి మండలంలోని రాంపల్లి గ్రామంలో తుగ్గలి మండల బీజేపీ మండల అధ్యక్షులు చక్రాల లక్ష్మన్న, సురేంద్ర, జి లక్ష్మణ్ స్వామి ఆద్వర్యంలో ఆదోని బీజేపీ శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి రాంపల్లి గ్రామస్తులను 30 కుటుంబాల సభ్యులకు బీజేపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆదోని ఎమ్మెల్యే పార్ధ సారథి మాట్లాడుతూ మన దేశంలో అత్యంత కీలకమైన జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలియజేస్తూ భారత దేశపు ప్రధాన మంత్రి నరేంద్ర మోది నాయకత్వంలో దేశ ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్న ఏకైక భారత ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు.ప్రస్తుత పరిస్థితుల్లో కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర వాదులు చేపట్టిన అసాంఘిక శక్తులైన ఉగ్ర మూకలు దాడి చేసి చంపడంతో దానికి ప్రతి దాడి చర్యలతో ఆపరేషన్ సింధు అని పేరుతో భారత సైనికులైన భారత మహిళలను పాకిస్తాన్ ఉగ్ర శిభిరాలపై దాడి చేయడంతో ఉగ్ర మూకలు 100 మందిని చంపడం హర్షించదగ్గ విషయం అని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీలో చేరిన రాంపల్లి గ్రామస్తులకు పార్టీలో చేరిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అండ దండలుగా ఉంటామని తెలియజేశారు.అనంతరం రాంపల్లి గ్రామ బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే పార్థ సారథిని గజమాల వేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పత్తికొండ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ బీజేపీ పార్టీలో చేరిన ముఖ్య నాయకులు రంగయ్య,రవిరెడ్డి,వెంకటేష్ రెడ్డి,హరి,ఓబులేషు వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాంపురం రెడ్డి సోదరులకు రుణపడి ఉంటా



కౌతాళం, మే 07 మనం న్యూస్: ఏపీ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డికి,వై ప్రదీప్ రెడ్డికీ మరియు కౌతాళం మండల నాయకులు ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.వైసీపీ కౌతాళం మండల యువజన అధ్యక్షులుగా నన్ను ఎన్నుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నేతృత్వంలో వైసీపీ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నిరంతరం సమస్యలపై పోరాడుతానని కౌతాళం మండల యువజన అధ్యక్షులు తాహెర్ వలి తెలిపారు.

# కూలిన వాటర్ ట్యాంక్ తప్పిన ప్రమాదం



- -2017 లో నాబార్డు నిధులు క్రింద దాదాపు రూ.9 కోట్లు మంజూరు

మంత్రాలయం, మే 7,(మనం న్యూస్) : మండల కేంద్రమైన మంత్రాలయంలో వాటర్ ట్యాంక్ కూలి పెను ప్రమాదం తప్పిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మంత్రాలయంలోని రాఘువేంద్ర పురంలోని సూగూరు రస్త పక్కన 2017 సంవత్సరంలో నాబార్డు నిధులు కింద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి దాదాపు రూ. 9 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది.గత ఎనిమిది సంవత్సరాల క్రితం కాలనీ వాసులకు తాగునీరు సరఫరా చేసేందుకు వాటర్ ట్యాంక్ ను అధికారులు నిర్మించారు. అయితే దాదాపు కొన్నేళ్ల గా వాటర్ ట్యాంక్ వడకంలో లేక పగళ్లు ఏర్పడింది. అయితే అది గమనించని అధికారులు రెండు వారాల నుంచి వాటర్ ట్యాంక్ కు నీరు సరఫరా చేస్తూ రాఘువేంద్ర పురం కాలనీ వాసులకు తాగునీరు అందిస్తున్నారు. అయితే అప్పటి కాంట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ను నాసిరకంగా నిర్మించడంతో కూలి పడిందని కాలనీ వాసులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అయితే అక్కడ ఎప్పుడు జనసందడి ఉండే ప్రాంతం అది. ఎప్పుడూ ఆ వాటర్ ట్యాంక్ దగ్గర గ్రామస్తులు, పిల్లలు ఎక్కువగా కూర్చునే వారని అయితే మిట్ట మధ్యాహ్నం కావడంతో వాటర్ ట్యాంక్ కూలే సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను నాసిరకంగా చేపట్టిన కాంట్రాక్టర్ పై అలాగే అందుకు సహకరించిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యా బుద్ధులు నేర్పిన గురువుకు ఘన సన్మానం



మంత్రాలయం, మే 7,(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రం, జోగలాంబ గద్వాల జిల్లా, వడ్డేపల్లి మండలం, రామాపురం గ్రామంలో 1993-2001 వరకు శ్రీ వికాస్ విద్యా మందిర్ ద్వార ఎంతో మంది విద్యార్థులు కు విద్యా బుద్ధులునేర్పిన గురువు మధుసూదన్ రావు ను బుధవారం రామాపురం గ్రామం లో శివాలయం ను దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గురువుగారి శిష్యుడిలో ఒకరైన బి. కృష్ణ టీచర్ , శివాలయంలో గురువును ఘనంగా సన్మానించడం జరిగింది. మీరు ఆనాడు నేర్పిన విద్యాబుద్ధులు ద్వారానే ఈరోజు నేను ఉపాధ్యాయుని స్థిరపడ్డారని తెలియజేయడం జరిగింది .రామాపురం గ్రామంలో ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిన అవకాశం నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని గురువు మధుసూదన్ రావు తెలియజేయ జేశారు. 25 సంవత్సరాల తర్వాత గ్రామాన్ని సందర్శించుకోవడం ,ఆనాటి జ్ఞాపకాలని గుర్తు చేసుకోవడం ,తాను విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలని సందర్శించడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు .ఈ సన్మాన కార్యక్రమం లో జంగం గురు , పూజారి ,ఆంజనేయులు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం



శ్రీశైలం మే 7(మనంన్యూస్)ః శ్రీశైల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ కు చెందిన రాధాకృష్ణమూర్తి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు జి.రవికి అందించగా దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం ఇచ్చారు.

# కూలిపోయిన వాటర్ ట్యాంక్ ను పరిశీలించిన వైస్సార్సీపీ నాయకులు



మంత్రాలయం, మే 7, (మనం న్యూస్)ః మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘవేంద్ర నగర్ చివరి భాగంలో ఉన్న వాటర్ ట్యాంక్ బుధవారం కూలిపోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మాజీ సభ్యుడు మల్లికార్జున, వీరారెడ్డి గారు ప్రదేశాన్ని కి కూలిపోయిన ట్యాంకు ను పరిశీలించారు. అనంతరం ఏఈ వెంకట్రాముడు తో మాట్లాడగా 2017లో నిర్మాణం చేపట్టగా గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉండటం ఇటీవల ట్యాంకు కు వాటర్ సప్లయ్ ట్రైరన్ చేయడం వల్ల కూలిపోయిందని ఏఈ వెంకట్రాముడు వివరించారు. ట్యాంక్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.

# పీఠాధిపతులకు తులాభారం



మంత్రాలయం, మే 7,(మనం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలకు తులాభారం నిర్వహించారు. బుధవారం కర్నాటక రాష్ట్రం మాండ్య మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ తమ కుటుంబ సభ్యులతో కలిసి బియ్యం, పప్పు, జీడిపప్పు ఇతర వస్తువులతో పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలను తులాభారం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ కుటుంబ సభ్యులను శేషవస్త్రం ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.





IPL-2025



## ముక్కోణపు వన్డే సిరీస్..
# సౌతాఫ్రికాపై విజయం..
## ఫైనల్‌కు భారత్

శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్లో భారత మహిళల క్రికెట్ జట్టు ఫైనల్కు చేరింది. ఇవాళ సౌతాఫ్రికా జట్టుతో జరిగిన మ్యాచ్లో టీమ్ఇండియా 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. వరుసగా మూడు మ్యాచ్లో ఓడిన సౌతాఫ్రికా.. శ్రీలంకతో జరగాల్సి ఉన్న సిరీస్ ఆఖరి మ్యాచ్లో గెలిచినా ఫైనల్కు చేరదు. ఆదివారం జరగనున్న ఫైనల్లో శ్రీలంకతో భారత్ తలపడనుంది.

మ్యాచ్ విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 337 పరుగుల భారీ స్కోరు సాధించింది. జేమిమా రోడ్రిగ్స్ (123; 101 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ బాదేసింది. దీప్తి శర్మ (93; 84 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సులు) శతకం అవకాశాన్ని చేజార్చుకుంది. స్మృతి మంధాన (51; 63 బంతుల్లో 6 ఫోర్లు) అర్ధ శతకం చేసింది.

భారీ లక్ష్యఛేదనలో సౌతాఫ్రికా పోరాడి ఓడింది. 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 314 పరుగులు చేసింది. అన్నరీ డెర్క్సెన్ (81; 80 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు), క్లో ట్రయాన్ (67; 43 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సులు) రాణించారు. మియాన్ స్మిత్ (39), నొందుమిసో షాంగసే (36), తజ్మిన్ బ్రిట్స్ (26), నాడిన్ డి క్లర్క్ (22*), సినాలో జాఫ్తా (21) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అమన్జ్యోత్ కౌర్ 3, దీప్తి శర్మ 2, శ్రీ చరణి, ప్రతీకా రావల్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# కీలక మ్యాచ్‌లో కోల్‌కతా ఓటమి.. చెన్నైకి మూడో విజయం

ఐపీఎల్ 18 సీజన్ లో కీలక మ్యాచ్లో కోల్ కతా నైట్ రైడర్స్ ఓటమి పాలైంది. ఈడెన్ గార్డెన్ వేదికగా జరిగిన మ్యాచ్ లో కోల్ కతాపై చెన్నై సూపర్ కింగ్స్ 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో 12 మ్యాచ్లో ఆరో ఓటమిని ఎదుర్కొన్న కోల్కతా ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. తొలుత కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని చెన్నై 19.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్లు ఆయుష్ మాత్రే, డేవాన్ కాన్వే డకౌట్ అయ్యారు. అయితే, వన్డౌన్లో వచ్చిన అరంగేట్ర



ఆటగాడు ఉర్విల్ పటేల్ (31; 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సులు) ఆకట్టుకున్నాడు.

డెవాల్ బ్రెవిస్ (52; 25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులు) ధనాధన్ ఇన్నింగ్స్తో అలరించాడు. తొలుత నిలకడగా ఆడిన బ్రెవిస్.. వైభవ్ అరోరా వేసిన 11 ఓవర్లో చెలరేగిపోయాడు. వరుసగా 6, 4, 4, 6, 6, 4 బాదేసి 30 పరుగులు పిండుకున్నాడు. శివమ్ దూబె (45; 40 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు) రాణించాడు. చివర్లో కాస్త ఉత్కంఠ నెలకొనగా.. ధోనీ (17*; 18 బంతుల్లో 1 సిక్స్) జట్టును విజయతీరాలకు చేర్చాడు. రవీంద్ర జడేజా (19; 10 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), అశ్విన్ (8) పరుగులు చేశారు. కోల్కతా బౌలర్లలో వైభవ్ అరోరా 3, వరుణ్ చక్రవర్తి 2, హర్షిత్ రాణా 2, మొయిన్ అలీ ఒక వికెట్ తీశారు. ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలిగిన చెన్నైకి 12 మ్యాచ్లో ఇది మూడో విజయం.

కోల్కతా బ్యాటర్లలో ఓపెనర్ రహ్మనుల్లా (11) త్వరగానే నిష్క్రమించగా.. సునీల్ నరైన్ (26; 17 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడినా.. ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. కెప్టెన్ అజింక్య రహానె (48; 33 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) రాణించాడు. ఆండ్రీ రస్సెల్ (38; 21 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు) మెరుపులు మెరిపించాడు. మనీశ్ పాండే (36*; 28 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ (4/31) మెరిశాడు. అన్షుల్ కాంబోజ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారు.



## టెస్ట్ క్రికెట్‌కు
# రోహిత్
## గుడ్‌బై

టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. సుదీర్ఘ ఫార్మాట్లో దేశానికి ప్రాతినిధ్యం వహించినందుకు గర్వపడుతున్నానని పేర్కొన్నాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపాడు. 38 ఏళ్ల రోహిత్ 2013లో టెస్టుల్లోకి అరంగేట్రం చేశాడు. 67 మ్యాచ్లు ఆడి 4301 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 18 అర్ధ సెంచరీలున్నాయి. రోహిత్ ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. హిట్మ్యాన్ భారత్ తరఫున ఇక వన్డేల్లో మాత్రమే కొనసాగుతాడు. రోహిత్ శర్మ సారథ్యంలో టీమ్ఇండియా ఒకసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్లో ఫైనల్కు చేరింది. జూన్లో టీమ్ఇండియా ఐదు టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జస్ప్రీత్ బుమ్రా, కేఎల్ రాహుల్, శుభ్మన్ గిల్, రిషభ్ పంత్ కెప్టెన్సీ రేసులో ఉన్నారు.



# 'ఆపరేషన్ సిందూర్'
## కలిసి నిలబడదామంటూ ప్రముఖులు

పహల్గాంలో జరిగిన పైశాచిక చర్యకు భారత్ దీటైన స్పందన ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. దీనిపై ప్రముఖులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. మేమంతా మీ వెంటే ఉంటామంటూ భారత్ సైన్యంను ఉద్దేశిస్తూ పోస్టు పెడుతున్నారు. 'జై హింద్', 'భారత్ మాతాకీ జై', 'ఆపరేషన్ సిందూర్' అంటూ హ్యాష్ ట్యాగ్లతో సోషల్ మీడియాలో పోస్టు వెల్లువెత్తుతున్నాయి. 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైనందుకు ఆనందంగా ఉందంటూ అగ్ర కథానాయకుడు **చిరంజీవి** 'జైహింద్' అని రాశారు.

ఎన్నో రోజుల నిశ్శబ్దం తర్వాత 'ఆపరేషన్ సిందూర్' భారతదేశం మొత్తంలో స్ఫూర్తిని నింపింది. త్రివిధ దళాల ధైర్యం, అలాగే ఈ ఆపరేషన్కు నాయకత్వం వహించి సైన్యానికి అండగా ఉన్న ప్రధానమంత్రికి ధన్యవాదాలు. మేమంతా మీతోనే ఉన్నాం'' - **పవన్ కల్యాణ్**

మా ప్రార్థనలన్నీ భద్రతా బలగాలతో ఉంటాయి. ఒకే దేశం.. కలిసి నిలబడదాం - **ఆనంద్ మహీంద్రా**

పోరాటం ఇప్పుడే ప్రారంభమైంది. లక్ష్యం పూర్తయ్యేవరకూ ఆగదు. దేశం మొత్తం మీతో ఉంది. జైహింద్ - **రజనీకాంత్**

న్యాయం జరిగింది... జైహింద్ - **అల్లు అర్జున్**

''ఉగ్రవాదాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో మాత్రమే భారత్ చర్యలు చేపట్టింది. పాకిస్థాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదు. మన దేశం లక్ష్యాలను నిర్దేశించుకోవడంలో సంయమనం పాటించింది. 26 మందిని దారుణంగా చంపినందుకు మాత్రమే ఈ చర్యలు జరిపింది. మేం నిబద్ధతకు కట్టుబడి ఉంటాం'' - **ప్రకాశ్ రాజ్**

ప్రస్తుతం ప్రతి కదలిక పైనా దృష్టిపెట్టాలి. అన్నిటినీ నిశితంగా పరిశీలించాలి. - **విశ్వక్సేన్**

జై హింద్ కీ సేనా.. భారత్ మాతాకీ జై.. - **రితేశ్ దేశ్ముఖ్**

భారత్ మాతా కీ జై.. న్యాయం జరిగింది - **ఖుష్బూ**

భద్రతా దళాలకు మరింత బలాన్నివ్వాలని ప్రార్థిద్దాం. ఒకే దేశం.. కలిసి నిలబడదాం. వందేమాతరం - **మధుర్ భండార్కర్**

''ప్రజల భద్రత కోసం ప్రార్థిద్దాం. ఉగ్రవాదం, దాడులు అనే పదాలు లేకుండా ప్రజలు ప్రశాంతమైన జీవితాలను గడిపే రోజు కోసం ఎదురుచూస్తున్నాను. ప్రశాంతంగా, సుసంపన్నంగా జీవిద్దాం. జై హింద్ '' - **విజయ్ దేవరకొండ**





# 'సిందూర్'..
## తిలకం మాత్రమే కాదు.. మా సంకల్పానికి ప్రతీక

పహల్గాం ఉగ్ర దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఈ దాడులు చేసినట్లు కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియా అంతా భారత సైన్యానికి జేజేలు పలుకుతోంది. 'భారత్ మాతా కీ జై', 'మేమంతా మీ వెంటే' అంటూ నెటిజన్లు, ప్రముఖులు పోస్టు పెడుతున్నారు. తాజాగా మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్లాల్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

''మేం సిందూరాన్ని సంప్రదాయ తిలకంగా మాత్రమే కాదు.. మా అచంచలమైన సంకల్పానికి చిహ్నంగా కూడా ఉపయోగిస్తాం. మాకు ఎన్ని సవాళ్లు ఎదురైనా.. నిర్భయంగా, గతం కంటే బలంగా వస్తాం. భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, బీఎస్ఎఫ్లోని ప్రతీ ధైర్యవంతుడికి వందనాలు. మీ అందరి ధైర్యం మా గర్వాన్ని మరింత పెంచుతుంది. మిమ్మల్ని చూసి దేశమంతా గర్విస్తోంది. జైహింద్'' అని మోహన్లాల్ పోస్ట్ పెట్టారు. 'ఆపరేషన్ సిందూర్'పై మరికొందరు సినీ ప్రముఖుల స్పందనలివీ...

''తగిన న్యాయం జరిగింది. మేరా భారత్ మహాన్. సైనికులకు సెల్యూట్'' - **మహేశ్బాబు**

''మన ఆర్మీ క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా. జైహింద్'' - **ఎన్టీఆర్**

''రియల్ హీరోలకు సెల్యూట్. దేశం కోసం ఇండియన్ ఆర్మీ ఏం చేయగలదో 'ఆపరేషన్ సిందూర్'తో మరోసారి రుజువైంది. దేశం గర్వపడేలా చేశారు. జైహింద్'' - **మమ్ముట్టి**

''సాయుధ దళాలు ఒక్కటైన వేళ.. గర్వంగా ఉంది. భారత ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక సైనిక చర్యను అభినందిస్తున్నా'' - **కమల్ హాసన్**

''జైహింద్.. ఆపరేషన్ సిందూర్'' - **నాని**

''పహల్గాం ఉగ్రదాడికి సమాధానం 'ఆపరేషన్ సిందూర్'. జైహింద్'' - **కల్యాణ్రామ్**

''ఇదీ భారతసైన్యం.. జైహింద్'' - **శివ కార్తికేయన్**

'ఆపరేషన్ సిందూర్'.. పేరు వెనక అర్థమిదే..

ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పెళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. టెర్రరిస్టులు వినయ్ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No:3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.